# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




[redacted]


Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

**MAY 1993**

**Address Correction Requested**

# తెలుగు జ్యోతి

**************************

సంపుటి:10 మే 1993 సంచిక: 5

**************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

**(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)**

**P. O. Box 11104, New Brunswick, NJ 08906.**

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1992 & 1993**

*President*
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086

*Vice President*
Mrs. Nirmala Kocherlakota
(908) 805-0674

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Satyam Srikonda
P: (201) 423-4444
F: (201) 423-4459

**Committees**

*Annual Events*
Dr. Sanyasiraju Kalidindi
(908) 985-0577

*Membership Services*
Lakshmi Karra
(908) 906-8950

*Special Programs*
Dr. K. Srinivasa Rao
(212) 792-6210

*Community Affairs*
Mangala Gouri Manikonda
(609) 275-7045

*Youth Activities*
Mrs. Kalpana Chamarti
(201) 473-0798

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


పొలానికి
చిత్రకారిణి:
పి.విజయకుమారి
తెనాలి

## మామాట

గతనెలలో మూడువారాలపాటు భారతదేశంలో పెక్కుమందిని కలిశాను. న్యూఢిల్లీలో భారత కాంగ్రెసు సమావేశము జరుగుతున్న సందర్భములో ప్రధానమంత్రితో సహా ఎందరో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌నాయకులను కలిశాను. హైదరాబాదులో ఓ వారం ఉన్నాను. అక్కడకూడా పెక్కు సమావేశములలో పాల్గొని రానున్న తానా సభలగురించి చెప్పాను. ఎంతో మందికి మన సభలగురించి తెలుసు. విశాఖలో శ్రీ రమణయ్యరాజాగారు ఏర్పాటుచేసిన పత్రికాప్రతినిధులతోనూ, హైదరాబాదులోనూ కూడా చర్చలు జరిపాను. అందరూ అమెరికా అంటే ఇంకా భూతలస్వర్గమేనని అనుకొంటూ, ఎంతోమంది యిక్కడకు రావాలనే ప్రయత్నాలలో ఉన్నారు. ఇక్కడ పదహేను సంవత్సరాలుండి హైదరాబాదులో ఈ మధ్యనే స్థిరనివాసం ఏర్పరుచుకున్న శ్రీ వీరభద్రరావు, శ్రీమతి అంబారావు గారలను వారున్న 1200 రూపాయల అద్దెయింట్లో కలిశాను. వస్తున్న పెన్షన్, సోషల్ సెక్యూరిటీతో, మంచి గాలి, వెలుతురు, చెట్లు ఉన్న యింట్లో ఆరోగ్యంగా ఉన్నామని చెప్పారు. అప్పుడప్పుడు కొన్ని ఆధునిక సౌకర్యాలకు కొరత అనిపించినా, ఆధునిక వైద్యసదుపాయాలు అందుబాటులో లేవని భయం వేసినా మొత్తం మీద భారతంలో రిటైర్డ్‌లైఫ్ పరవాలేదన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా చుట్టుప్రక్కల అంతా 'మనవారే' ఉన్నారనే సంతృప్తి ముఖ్యమైనదన్నారు. పెద్ద పట్టణాలలో అన్ని వస్తువులూ దొరుకుతున్నాయి. ఈ సంచికలో శ్రీనివాస్‌గారి వ్యాసం చదువుతూంటే ముందు రాబోతున్న రోజులగురించి క్షుణ్ణంగా ఆలోచించి తగు నిర్ణయాలను తీసుకోవలసిన అవసరం రాబోతున్నదనిపిస్తున్నది.

అయితే అక్కడ అంతా పోటీ వ్యవహారంలాగా ఉంది. 3 సంవత్సరాల శిశువును 3000 రూపాయలుకట్టి స్కూల్లో చేర్పించడం, వారు మోసుకెళ్లే పుస్తకాలను చూస్తూంటే వారి చిన్నతనపు ఆటలు,పాటలకు అంతరాయం కలిగించడం, పాశ్చాత్యచదువులే ముఖ్యమనే ఉద్దేశ్యంతో, మన తెలుగు గేయాలు, పద్యాలు, పాటలు, సంస్కృతి మరచిపోయేటట్టు చేస్తున్నారు. అదేగాక, ఇంట్లో పెద్దవాళ్ళు ఉండడం, ఉంచుకోవడం నాగరికత కాదని, మేము, మా పిల్లలు అంతే అనే ఉద్దేశంతో ఉండడంవల్ల పిల్లలకు, మనం చిన్నతనంలో పెద్దల

(....CONTD P. 3)

## విషయ సూచిక


1. మామాట ........................................ 2
2. దేశమాత....గేయం...రామరాజు వంశీధర్ ........ 3
3. కథలపోటీ ఫలితాలు ............................ 5
4. From the President ........................ 6,7
5. నాటికపోటీ ఫలితాలు .......................... 7
6. హైదరాబాదు లేఖ..ముదిగొండ శివప్రసాద్ .......... 9
7. పోటీ..బహుమతికథ..వి.ప్రతిమ ................ 10,11
8. ప్రశ్న..బహుమతికథ..ఎస్. నూర్ అహ్మద్ ....... 13,14,15
9. 20 qns. of the month....LSR ................ 17
10. తల్లీతనయుల బలిదానం...అధికార్ల రామలింగస్వామి .......... 17
11. YOUTH CORNER PAGES .......... 19,20,21,22
12. శ్రీముఖ సంవత్సరఫలితాలు ................. 23,24,25
13. మానవాంతరంగం....పాట..దూసి ధర్మారావు ........ 25
14. ఉత్తరాలు ...................................... 27
15. శ్రీముఖ తెలుగు పండుగలు .................... 27
16. శ్రీ రతన్ ప్రసాద్ పరిచయం ..................... 29
17. ఏ పూలతో....పాట....నాగలక్ష్మి కొంకపాక .......... 29
18. Matrimonials ................................. 31
19. సారాకు...గేయం....డి.ఏ.ఎల్ .ఎన్ .మూర్తి ........ 31
20. అమెరికాలో మన ఉద్యోగాలు,జీవితాలు...శ్రీనివాస్.....3 2,33
21. Answers to 20 Questions.................... 35
22. తప్పిపోయినగది...బహుమతికథ..దగ్గుమాటి పద్మాకర్ ..... 36,37
23. ఎందుకో?...గేయం...ధనికొండ వెంకటేశ్వరి .......... 37
24. బాబా క్షమించరా...పాట....మంత్రవాది శ్రీరామమూర్తి ..... 37
25. Application Form ............................ 38



**EDITORIAL COMMITEE:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.

================================

ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

*************************************************

The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........
TFAS & TJ Committees.

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
**YOUTH RECOGNITION AWARDS**

Nominations of high school or undergraduate college (through 1992-93) students who are TFAS members of good standing are invited for recognition awards. Up to ten candidates will be selected, and one **$100 U.S. Savings Bond** will be presented to each selected candidate at the Deepavali function in November 1993. The selection will be made by a committee represented by the TFAS Board of Trustees and members from the General Body. One or more of the following criteria will be used for selection:

* Service to TFAS (provide one page summary)
* Service to the community in general (provide one page summary)
* Significant (non-academic related) accomplishments (provide documentation)
* Essay on issues and resolutions related to the future of the second generation Indians in the 21st century United States (up to four pages double-spaced, written by the candidate)

Nominations may be prepared by any TFAS member or the candidate. Please send the nominations typed on plain paper by **July 1, 1993** to:

**Nirmala Kocherlakota**
**5 Jasmine Drive**
**Piscataway, NJ 08854**

Good luck!

**Murty P. Bhavaraju**
**President-TFAS**




2వ పేజీ తరువాయి:

దగ్గరనుండి నేర్చుకున్న నీతికథలు, శతకాలు, శ్లోకాలు, పురాణకథలు దూరమయిపోయాయనిపించింది. కనీసం టీవీలో చూసైనా నేర్చుకుంటున్నారేమో ననుకుంటే అందులో అంతా వయోలెన్స్, రొమాన్సే. ఈ నెల కథ బహూమతి కథ పోటీ నిజమేననిపిస్తున్నది.

అయితే ఈ మారుతున్న సంఘంలో కొంత మంచీ లేకపోలేదు. ముఖ్యంగా స్త్రీస్వాతంత్ర్యవిషయాలు ముందంజ కొన్నింట్లో వేస్తున్నారనిపించింది. ఈ నెల మరో రెండు కథలు ప్రశ్న, తప్పిపోయినగది అందుకు నిదర్శనాలు. అయితే వివాహ, కట్నవిషయాలలో వెనుకంజ వేస్తున్నారు. ఈ సంచిక 21 పేజీలో, పాయింట్ టు పాండర్ ఆలోచించవలసినదే గాక ఆచరణలో పెట్టవలసిందే. ఇక్కడ ఒక స్నేహితుడు, తన సన్నిహితుడు, పిల్లకు 50 లక్షల కట్నమిచ్చి పెళ్ళిచేశాడని, అలాగే తనకున్న యిద్దరు మొగపిల్లలకు తలా ఓ 50 లక్షలు తీసుకుని పెళ్ళిచేశాడని చెప్తాంటే, ఆతను అధిగమించిన తాహతుకు గర్వించాలా, ఈ దురాచారాన్ని ఆచరిస్తున్నందుక వ్యథచెందాలా అనిపించింది. ఇదంతా మనం చేతులారా చేసుకుంటున్నదనిపిస్తున్నది. ధనమున్నవాడికే సంఘంలో ప్రతిష్ఠ అని అనుకున్నంతవరకూ ఈ ఆచారాలు తగ్గవు. ఈ విషయంలో ఈ దేశపు పెళ్ళిళ్ళే మెరుగేమోననిపిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో మనం 10 సంవత్సరములనుండి నిర్వహిస్తున్న కథల పోటీలవలన తెలుగు కళా సమితి, తెలుగుజ్యోతి అన్నా అందరికి తెలుస్తున్నది. ఇంకా వివిధపోటీలను నిర్వహించవలసినదిగా కొందరు కోరారు. ఇదంతా పాఠకసభ్యుల విరాళాల మీద ఆధారపడివుంటుంది. మీరేమంటారు? హైదరాబాదు లేఖ వ్రాస్తున్న శ్రీ ముదిగొండ శివప్రసాద్‌గారిని కలిసినప్పుడు ఆయన తెలుగుజ్యోతిని సాహితీసంబంధపరంగా బాగుందని అన్నారు. శ్రీ ఏ.ఎస్. మూర్తిగారు పలుచోట్లకు తీసుకవెళ్ళి పెక్కు కళాకారులను పరిచయం చేశారు. ఆయనకు కృతజ్ఞతలు. ఇప్పటికింతే మరి. మిగతా వచ్చేనెలలో.

ఇట్లు,.... మీ నేస్తం...

కి.ర.

## దేశమాత

లేత గులాబీరెక్కల నడుగు
చిగురించిన పూమొక్కల నడుగు
చిరుజల్లుల చలిచినుకుల నడుగు
అరవిరిసిన పూలను వాలే
నల్లని తుమ్మెదను తరచి అడుగు
వాగుల నడుగు — వంకల నడుగు
నింగిన తేలే మబ్బుల నడుగు
నది కలిసే కడలిని అడుగు
కడలిలో చేపల కళ్లను అడుగు
ఆకాశంలో తారల నడుగు
పసిపాపల కనురెప్పల నడుగు
అన్నీ చెప్తాయొకటే మాట
దేశమాత మన ప్రాణమని
అదియే మదినిండిన మాట అనీ

—రామరాజు వంశీధర్
*Hyderabad, AP*

## PREMIUM AUTO INC.

865 Georges Road
North Brunswick, NJ 08902
Phone: (908) 220-0812

Special Sale

Oil Change: $9.99
Brakes: $59.95 for two
Drum or Disc Brakes

**Come in for Other Specials**

**M. Anjaneyulu (Mel)**
**Proprietor**

---

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## *NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

---

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

## TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

---

## SUNIL V. KOPPAR

(Certified Public Accountant)
(New York & New Jersey)

* Accounting Services for New & Established Business
* Tax Services - Planning, Return Preparation for Businesses & Individuals, Representation in Tax Audits
* Financial Statement Preparation & Certification
* Computer Accounting System - Installation, Training & Support
* Top Notch Experience, Quality Service, Competitive Rates

**Please Call: (908) 679-0479**

# తెలుగు కళా సమితి, న్యూజెర్సీ- రాజాలక్ష్మి ఫౌండేషన్

# కథలు, కార్టూన్ల పోటీ ఫలితాలు!

* పాఠకులకు- రచయితలకు- ప్రకటనకర్తలకు- ఏజెంట్లకు ఉగాది శుభాకాంక్షలు, తెలుగు కళా సమితి, న్యూజెర్సీ- రాజాలక్ష్మి ఫౌండేషన్ సహకారంతో మేము ప్రకటించిన కథలు, కార్టూన్ల పోటీకి తమ రచనలు, కార్టూన్లు పంపిన రచయితలకు, కార్టూనిస్టులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు, సకాలంలో మాకు అందిన రచనల నుంచి '18' కథలను, 20 కార్టూన్లను ప్రచురణార్థం ఎన్నిక చేశాం, ప్రచురించిన ప్రతి కథకూ రూ. 500/-, ప్రతి కార్టూన్‌కీ రూ. 116/- నగదు బహుమతులు అందజేయడం జరుగుతుంది. ఇవి గాక, ప్రచురించిన 18 కథల నుంచి పాఠకులు ఎన్నిక చేసిన ఉత్తమ కథకు రూ.2,500/-, ద్వితీయ ఉత్తమ కథకు రూ. 1,500/- నగదు బహుమతులు అందజేయడం జరుగుతుంది. ఈ 18 కథలు, 20 కార్టూన్ల ఎన్నికలో తుది నిర్ణయం ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక సంపాదక వర్గానిదే. ఈ 18 కథల నుంచి ప్రథమ, ద్వితీయ కథల ఎన్నిక మా పాఠకులదే.

ముఖ్య గమనిక: ఈ సంచిక నుంచి ఆ కథల ప్రచురణని ప్రారంభిస్తున్నాం. మేము మొదట ప్రచురించిన కథ ప్రథమ బహుమతికి అర్హమైనదని, రెండవ కథ ద్వితీయ బహుమతికి అర్హమైనదని అభిప్రాయపడవలదని మనవి. ప్రథమ, ద్వితీయ బహుమతులకి ఈ 18 కథల నుంచి పాఠకులు తాము మెచ్చిన రెండు కథల్ని సూచించమనవి. ఈ 18 కథలు గాక మరి కొన్ని కథల్ని సాధారణ ప్రచురణకు స్వీకరించాం. ఆ వివరాలు రచయిత(త్రు)లకు నేరుగా తెలియజేస్తాం.

— ఎడిటర్

**ఆంధ్రజ్యోతి**
సచిత్ర వార పత్రిక



## రూ. 500/- బహుమతి పొందిన

కథ పేరు — రచయిత పేరు

1. తప్పిపోయినగది– దగ్గుమాటి పద్మాకర్, నెల్లూరు.
2. జయహే – సింహప్రసాద్, ఆలమూరు.
3. ప్రశ్న – ఎస్. నూర్ అహ్మద్, హిందూపురం.
4. పోటీ – వి. ప్రతిమ, నాయుడుపేట
5. గొప్పవాళ్ళు – తెలగరెడ్డి పుల్లయ్య, విజయవాడ.
6. మనుషులూ– మనసులూ – వాలి హిరణ్మయీ దేవి, హైదరాబాదు.
7. వలస – 'సీతాసత్య', చింతపల్లి.
8. లోకంలో ఓ లేడిపిల్ల – జాస్తి రామకృష్ణ చౌదరి, హైదరాబాద్.
9. పెద్ద గీత– ఎస్. రమేష్‌బాబు, పొన్నాడ.
10. జీవన వాహిని – నాదెళ్ళ అనూరాధ, చల్లపల్లి.
11. చర్య – టి. రాఘవేంద్రరావు, ఆదోని.
12. కవిపించే దేవత – ఉపద్రష్టసాయి, మద్రాసు.
13. మల్లె పువ్వు – కె. వరలక్ష్మి, జగ్గంపేట.
14. సారీ అమ్మమ్మా – 'తపతి', విజయవాడ,
15. అమెరికన్ అల్లుడు – డి. కామేశ్వరి, హైదరాబాద్.
16. గమ్యం – ప్రతాప్, విశాఖపట్నం.
17. భారమైన బంధాలు – జాస్తి రమాదేవి, కొత్తగూడెం.
18. ఘటన – నందం రామారావు, మచిలీపట్నం.


## TRAVELLERS CHOICE

CUSTOMER COMMITMENT 1993 BETTER BUSINESS BUREAU NEW YORK CITY

1170 Broadway, Suite 1202
New York, NY 10001
Phone: (212) 532–4006
Fax: (212) 532–4120

LOW DISCOUNTED FARES ON
ALL AIRLINES – ALL YEAR AROUND
(DOMESTIC AND INTERNATIONAL)

SPECIAL CORPORATE RATES
FOR BUSINESS TRAVELLERS

DISCOUNTED GROUP RATES
AND
TOUR PACKAGES

ASSOCIATED OFFICES AT
MADRAS, HYDERABAD, BANGALORE, & TRICHY

**FROM THE PRESIDENT.... May 1993**

**Dear Members/Guests:**
This Telugu Jyothi issue is back in good hands after our editor's return from India. As many of you know, we had a grand Ugadi celebration on April 3 at the Franklin High School. We are using the school after two years during which the auditorium was renovated with comfortable seats, carpet, and a/c. The auditorium was so large we first thought there weren't too many people, but our estimated audience was well above 500. We congratulate all those involved in food preparation and the arrangements since you never know how many would turn up for these events - the weather, the silver wedding anniversaries and sweet sixteenth birthdays, other cultural programs, various poojas, vratams, and bhajans - we compete with all these events and still attract large crowds because of food, entertainment including a great drama, casual (a little too casual sometimes) atmosphere, and all this for a small donation, the same amount we have been maintaining for a few years. In fact, with volunteers preparing food at Ugadi and Deepavali functions, we even save a few dollars to meet Telugu Jyothi and other expenses through the year.

The Ugadi program started with the dinner with tomato pappu, vankaya koora, mukkala pulusu, bell pepper rice, perugu pacchadi, beerakaya pacchadi, potato bonda, perugu, annamu, neyyi, potato chips, pistachio barfi, coffee, tea, soda, and the Telugu special, vakkapodi. Most of you gave us A+ for the dinner, thanks to the following who prepared it: VIJAYA CHALIKONDA, SATYAVATHI VALLABHANENI, PRABHA MARUVADA, RANJANI POTHURI, RAMANI MUNAGALA, PADMA YADAVALLI, LAKSHMI PERI, RAJYALAKSHMI DASARATHARAMAYYA, JYOTHI PAMIDIMUKKALA, LAKSHMI KALLURI, PADMA GUTHIKONDA, SYAMALA DASIKA, VIJAYA BALU, BALA MADDURI, THULASI SADASIVAIAH, SANTHI JULURU, ARJALU GOPINATH, PRABHA RAGHUNATH, VASUNDHARA TADIKONDA, BHARATI BHAVARAJU, GAURI MANIKONDA, SHANTI SRIKONDA, GUNASUNDARI BHUKTHA, PREMA SRISAILA, PAVANI VADLAMANI, GAYATRI VADLAMANI, SAVITRI PINISETTY, LAKSHMI RAO, SAVITRI JONNADA, JYOTHI RAO, NIRMALA KOCHERLAKOTA, LAKSHMI KARRA, PADMA RAYASAM, LAKSHMI BANDARU, LAKSHMI NEPPALLI, GIRIJA KOLLURI, and KANTI PONAMGIF (if you can quickly read the first names of these women, you will be certified to be able to perform sahasranamarchana!) Yes, there were fathers and children too who helped in the dining room in various ways.

The members and guests enjoyed a mini-exhibit on famous Telugu people with 60 photographs, 24 color pictures and 160 brief notes on many but without pictures. This material was a part of what we received from Hyderabad in Oct. 1990 with help from Yarlagadda Anjaneyulu of Telugu University and P.V. Ramaniah Raja, our Life Member from India. We thank Bharati Bhavaraju for preparing the panels displaying the material for the exhibit.

After recognizing the Chief Guest Mrs. Ratan Prasad (see her interesting biography in this issue), Mr. & Mrs. V.V. Subbarao from the Indian Consulate, New York, and about 10 visitors from India (there were more visitors from India, but some of them felt delicate to stand up to be recognized. We will find a better way to recognize them next time), I introduced the MC, Lakshmi Karra. Lakshmi is one of our Trustees, and she brings her family and all the relatives to help us with the program. The program started with a prayer song by Nidhi Pamidimukkala, followed by Tillana by Geetha Pamidimukkala and Sabrina Dhami. We had a group dance choreographed by Sudha Devulapalli with children Binita, Srivani, Sumitra, and Bidisha. Then eight women followed them to demonstrate that they can perform a group dance too, the Kolatam: they were Syamala Cheruvu, Girija Kolluri, Indira Yelamanchili, Nirmala Chowdhury, Sashikala Pasupuleti, Sita Avatapalli, Damayanti Tirumala, and Sujata Chaguturi (my dear husbands! it is your turn to demonstrate your agility at the next TFAS function either by Kolatam or some other feature. Be bold, as the worst that can happen would be a bump on the head from a kolatam stick!) After watching our Second Generation star Prashant Kocherlakota's role as Krishna in Srikrishna Rayabaram, a few of us felt ashamed that we cannot even read his Telugu dialogues and poems. A folk dance choreographed by Sudha Devulapalli with Komala, Ramani, Geeta, Leena, Sumitra, and Binita was next. In between the programs, we enjoyed light songs by Srivalli Pillutla, Janaki Annavarapu, and Lakshmnna Vishnubhotla.

We took a break to distribute the mementoes to the participants by Mrs. Ratan Prasad. She then briefly addressed the audience (some told me later that they would have liked her to talk a little longer; sorry folks, we can never guess the right amount in a long programs like ours. Unfortunately there are some who would criticize long speeches. I hope some of you interested would invite her to a gathering and enjoy listening to her experiences). We also introduced all the Trustees at this break.

The next program was the drama Kundeti Kommu written by Divakar Babu and directed by Appajosyula Satyanarayana with music by K.V.R. Chary. The cast included Surendranatha Reddy Chirra, Lakshmanna Vishnubhotla, Murukutla Rajagopal, Jayasurya Gollamudi, Satyanarayana Manikonda, Ravinoothala Ramana Rao, and Appajosyula Satyanarayana. This drama was a great satire in a village scene (with a backdrop of a lake and trees). The death scene and the frictions between the people from the two neighboring villages to deal with the dead body, the conversations depicting the selfish human nature, the casual dialogues of the drunk which make more sense than those of the village heads -- overall it was a classic drama, the highlight of the evening, thanks to the cast, and also Sanyasiraju Kalidindi, Chitti Sarma, Durgaprasad, and Rambhaskar who

helped in the production of the drama. This drama represented TFAS at the drama competitions held on April 17 in Philadelphia sponsored by the Delaware Valley Telugu Association. TFAS congratulates the team for a great job (there were some from the audience who told me later that the drama with a dead body was gruesome for the occasion of Ugadi celebration. I personally feel that our drama group has been selecting a variety of dramas for Ugadi and Deepavali each year including light comedies and serious themes. This drama was a challenge to them to present as it was not a simple social drama, and they succeded in taking up the challenge. We hope our dissatisfied customers would appreciate this viewpoint).

I would like to thank the following for their help in making the Ugadi program a success: Ramakrishna Chalikonda for auditorium and sound arrangements with help from Vijay Rao and Subbarao Karra; Nirmala Kocherlakota, Gouri Manikonda, Prabha Raghunath, Lakshmi Karra, and Bharati Bhavaraju for coordinating the food arrangements; Satyam Srikonda, K. Srinivasa Rao, and K.V. Rao for taking care of the registrations; and Sanyasiraju Kalidindi for coordinating the cultural program. Special thanks to Sudhir (last name, Rani), the young, energitic boy who helped us throughout the program behind the screen (his parents must have used a special formula to bring him up!)

We also thank Bharat Sai, Jotika, and State Bank of India for their stalls and support through donations.

We thank Laura Sodano of North Jersey Blood Center for organizing the Bone Marrow Tissue Typing drive, and all those who joined the Bone Marrow Registry that day. Laura was very happy and would like to try again. As mentioned earlier, this National Registry is very critical for Indian patients who need help. We also thank Dr. Akkaraju Sarma from Philadelphia for helping Laura with the drive.

I would like to remind that the nominations for the youth recognition awards are due July 1, 1993. I hope you have read the recognition criteria and considered sending a nomination. Talking about youth, please read the four page section in the center put together by our Second Generation. Please encourage your younger members to read and respond to make this section a success and continue.

I would like to remind you of the Area Volunteers idea for community help. Please call Gouri, our Chairperson, Community Affairs if you can assist as an Area Volunteer.

**Murty P. Bhavaraju**
**President-TFAS**



ఏప్రిల్ 17, 1993 న విశాల డెలవేర్‌వాలీ తెలుగు సంఘం వారి ప్రప్రథమ నాటికపోటీలలో విజేతలు:

**ఉత్తమ నాటిక: తె.క.స సమర్పణ 'కుందేటికొమ్ము'**

**ఉత్తమ నటుడు: డా. అప్పాజోస్యుల సత్యనారాయణ**

**ఉత్తమ దర్శకత్వం:డా.అప్పాజోస్యుల సత్యనారాయణ**

ఇందులో పాల్గొన్న నటులకు, సహాయకులకు మరియు **ఉత్తమ సహాయనటుడు శ్రీ మానికొండ చలపతి, ఉత్తమ సహాయనటి శ్రీమతి రమణి నేమాని** (నేటి రాజకీయం, తె.క.స.సభ్యులు)గార్లకి తెలుగు కళా సమితి అభినందనలను తెలుపుతున్నది.



ఇందులో పాల్గొన్నవారు ఎడమనుండి, శ్రీయుతులు అప్పాజోస్యుల సత్యనారాయణ ( సారయ్య), చిర్రా సురేంద్రనాథరెడ్డి (సొమ్ములు), మానికొండ సత్యనారాయణ( అప్పడు), రావినూతల రమణారావు (ఆదయ్య), విష్ణుబొట్ల లక్ష్మన్న (చిన్నయ్య), మురుకుట్ల రాజగోపాల్ (పెద్దయ్య), గొల్లమూడి జయసూర్య (గోపాలం), అవటపల్లి ప్రసాద్ (నేపథ్య సహాయం). కే.వి.ఆర్. చారి (వ్యక్తి, సంగీత దర్శకత్వం, ఫోటోలో లేరు)

మిగతా బహుమతులు :ఉత్తమ నటి- అయ్యలసోమయాజుల సీత ( TAGDV), ద్వితీయ బహుమతులు-నాటిక: నేటి రాజకీయం( యడవల్లి నాగేష్ బృందం), నటుడు: తాతా ప్రసాద్ ( పిట్సబర్గ్),నటి:హోతా శుభ. వీరికీ తె.క.స. అభినందనలు.




పై పోటీల ప్రారంభకార్యక్రమం: శ్రీ కోటపాటి సాంబశివరావు (అధ్యక్షులు), శ్రీమతి కృష్ణావతి కోటపాటి, శ్రీమతి మార్గొలీస్ మెజ్‌నిన్స్కి (యు.ఎస్. కాంగ్రెస్‌వుమన్), శ్రీ ఆనంద్ కూచిభొట్ల (కల్చరల్)

# The Fastest Way For Your Savings To Grow...

# STATE BANK OF INDIA

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non-Resident (FCNR) or Non-Resident External (NRE Rupee) accounts.

## Multi-Currency option

FCNR deposits are available in a choice of 4 currencies - US Dollars, British Pounds, Deutsche Marks and Japanese Yen.

## Foreign Currency (Ordinary Non-Repatriable) Deposit Scheme

5-year dollar denominated FCNR deposits repayable in non-repatriable rupees are available with attractive features such as high interest rate and the facility of gifting.

## Fast, efficient service

You are a valued customber at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## Branches where you need them

When you bank with India, it is not good enough to have branches only in Calcutta, Bombay, Delhi and Madras. Your choice is not restricted to these 4 centers. You can choose from a wide choice of branches where you can open accounts.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; Low service charges for various services
* FCNR and NRE deposits are fully repatriable in dollars

CALL TOLL-FREE 1-800-227-4309
(for deposit schemes)

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57th St.) New York, NY 10022
1-800-227-4309/1-212-735-9600
42-08 Main Street, Flushing, NY 11355 - 1-718-445-3900
**CHICAGO:** 19 South LaSalle Street, Suite 200, Chicago, IL 60603 • 1-800-621-1299/1-312-621-1200
**WASHINGTON:** 2001 Pennsylvania Avenue, Suite 625, Washington DC 20006 • 1-202-223-5579
**(CALIFORNIA SUBSIDIARY)**
**LOS ANGELES:** 707 Wilshire Blvd., 19th Floor, Suite 1995, Los Angeles, CA 90017 • 1-213-623-7250
**ARTESIA:** 17127 Pioneer Boulevard, Suite A, Artesia, CA 90701 • 1-213-865-5009

తెలుగుజ్యోతి సంపాదకులు శ్రీ కిడాంబి రఘునాథ్‌గారు హైదరాబాదులో వారంరోజులకు పైగా ఉన్నారు. సాలూరి రాజేశ్వరరావు సన్మానసభవంటి ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని మమ్ము ఆనందింపజేశారు. అన్నమాచార్య వర్ధంతి జయంతి ఉత్సవాలు చాలా వైభవోపేతంగా జరిగాయి. ఫాల్గుణబహుళద్వాదశినాడు శ్రీమతి శోభారాజు తన అన్నమాచార్య భావనావాహిని పక్షాన అన్నమయ్య వర్ధంతి ఉత్సవం హైదరాబాదు సత్యసాయిమంటపంలో నిర్వహించారు. (సత్యసాయి నిగమాగమం అనే ఈ కళ్యాణమంటపం చాలా ఆధునికంగా రూపొందింపబడింది. 1500 మందికి కూర్చునే వసతి వుంది. కిరాయిమాత్రం సామాన్యులకు అందుబాటులో లేదు. శోభారాజుగారి ఉత్సవానికి మాత్రం ఈ హాలు ఉచితంగా ఇచ్చారని విన్నాను.) ఆమె సంకీర్తనా సమారాధనకు నేను వ్యాఖ్యానం చెప్పాను. తరువాత జరిగిన సభకు రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఇంకా విశ్వయోగి శ్రీ విశ్వంజీ వంటి పెద్దలెందరో పాల్గొన్నారు. అమెరికానుండి వచ్చిన శ్రీమతి వింజమూరి సుజాతచేసిన నృత్యం ఈ కార్యక్రమానికి హైలైట్. ఉగాదినాడు శ్రీముఖనామసంవత్సర పంచాంగశ్రవణాలు కవిసమ్మేళనాలు జరిగాయి. రవీంద్రభారతిలో రాష్ట్రప్రభుత్వం పెద్ద యెత్తున కార్యక్రమం నిర్వహించింది. శ్రీ రామమూర్తిరేణు పంచాంగశ్రవణం చేశారు. నేను ముఖ్యమంత్రినుండి ఓ శాలువా సంపాదించుకున్నాను. సాయంత్రం గవర్నర్ సమక్షంలో కూడా సాంస్కృతిక కార్యక్రమాలు, 'పంచనదీయం' నృత్యనాటిక – ఉమారామారావుగారి బృందం – ప్రదర్శన ఇచ్చింది. సికిందరబాదులోని రాజరాజేశ్వరీదేవాలయంలోని యజ్ఞకార్యక్రమాలను హంపీవిరూపాక్షస్వామి పీఠాధిపతులు విచ్చేసి నిర్వహించారు. సుందర చైతన్యానంద (రాజమండ్రి) నుండి విచ్చేసి నగరంలో 'శ్రీకృష్ణచైతన్య' ప్రసంగాలు చేశారు.

సుప్రసిద్ధ కర్ణాటక సంగీతవిద్వాంసురాలు కుమారి శ్రీరంగం గోపాలరత్నం మద్రాసులో కచ్చేరీ యివ్వడానికి వెళ్ళి ఆకస్మికంగా కన్నుమూశారు. అలాగే కేరళముఖ్యమంత్రి కరుణాకర్‌గారి సతీమణి, ప్రముఖ కాంగ్రెస్‌నాయకుడు యాశ్‌పాల్ కపూర్, వేదం వెంకటరాయశాస్త్రి ఇటీవలే మరణించారు. ప్రముఖ సినీనటి జయప్రద ఆత్మహత్యాప్రయత్నం చేసుకున్నా వైద్యులు బ్రతికించారు. నటి దివ్యభారతి బొంబాయిలో మేడపైనుండి దూకి ఆత్మహత్య చేసుకున్నదట!

సి.కనకాంబరరాజుగారు ఆంధ్రభూమి దిన,వార,మాసపత్రికలకన్నింటికీ సంపాదకులుగా నియుక్తులైనారు. ప్రవాసాంధ్రుల రచనలకు వారు ప్రోత్సాహం ఇస్తామని చెప్పారు. కాబట్టి రచయితలు, రచయిత్రులు రచనలను వారికి పంపండి. ఎడిటర్, ఆంధ్రభూమి, 36 సరోజినీదేవీ రోడ్, సికిందరాబాదు – 500 003 కి పంపండి.

బొంబాయిలోని అల్లర్ల వెనుక పాకిస్తాన్ హస్తం వున్నదన్న విషయం రూఢిగా తెలిసింది. ఐతే పాకిస్తాన్ అవతరణ దినోత్సవ వేడుకలలో ఫిలింతారలు దిలీప్‌కుమార్, షబానా ఆజ్మీ, హంగల్ పాల్గొన్నారు. అందుకని వారు నటించిన చిత్రాలు మహరాష్ట్రలో ప్రదర్శించకుండా శివసేన నిషేధించింది (అంటే ప్రేక్షకులు).

అమెరికా పర్యటనకై వంశీరామరాజు నేతృత్వంలో ఒకబృందం అప్పుడే బయలుదేరింది. ఇక జూలై మహాసభలలో పాల్గొనేనిమిత్తం, మోహన్‌బాబు బృందం, మురళీమోహన్ బృందం, ఛాయాదేవి బృందం, బాలమురళీకృష్ణ, శ్రీదేవి, చిరంజీవి, గుమ్మడి, జమున, నన్నపనేని రాజకుమారి, జాలారి నృత్యం సంపత్కుమార, సరళాకుమారి, ఉమారామారావు, సుమతీకౌశల్ – ఇలా చాలామంది పేర్లు వినవస్తున్నాయి. ఇటీవల న్యూజెర్సీనుండి శ్రీమతి చెరువు వర్ధనిగారు హైదరాబాదువచ్చి మాయింటికి వచ్చారు. తెలుగుజ్యోతిలో మీలేఖవల్ల మాకు ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక విశేషాలు బోలెడు తెలుస్తున్నవి అన్నారు. ఉడుతాభక్తిగా సాగిస్తున్న ఈ ఉద్యమం నలుగురికీ ప్రయోజనం కలిగిస్తే అదేచాలు రచయితకు. ఇటీవల శ్రీ మేకా వెంకటనారాయణగారు హైదరాబాదులో ఒక సమావేశంలో కలిశారు. తెలుగుజ్యోతి ప్రసక్తి వచ్చింది. తాను ఎక్కువగా హైదరాబాదులో ఉంటూ మెదక్‌లో ఒక ఫ్యాక్టరీ చూసుకోవడం వల్ల పత్రికకు సేవచేయలేకపోతున్నాని విచారం వ్యక్తంచేశారు.

ఏప్రిల్ మొదటివారంలో రాయలసీమ లోని పాణ్యం ఉప ఎన్నికలో రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి తన సమీప ప్రత్యర్థి శ్రీమతి రేణుకాచౌధరిపై పెద్దమెజారిటీతో గెలిచారు. రాయచోటిలో కూడా కాంగ్రెసు గెలిచింది. త్రిపుర రాష్ట్రంలో కాంగ్రెసు పూర్తిగా నిర్మూలింపబడింది. చింతా మోహన్‌వంటి కాంగ్రెసు అసమ్మతివాదులపై కేంద్రం క్రమశిక్షణ చర్యలు తీసుకుంది.

ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబరు ఒకటినుండి పూర్తి మద్యనిషేధం విధిస్తున్నారు. మిత్తింటి వెంకట్రావు అనే సత్పురుషుడు ఇండో–నేపాల్ ఫ్రెండ్‌షిప్ సొసైటీ స్థాపించి స్థానికబృందాలను నేపాల్‌కు పర్యటనకు తీర్థయాత్రలకు పంపుతున్నారు. అమెరికా తెలుగువారుకూడా ఆయనసేవలు ఉపయోగించుకోవచ్చును. (మిత్తింటి వెంకట్రావు, 6-4-505/1, MIGH 13, భోలక్‌పూర్, హైదరాబాదు.) మాజీ రక్షణమంత్రి, ప్రస్తుత మహారాష్ట్రముఖ్యమంత్రి శరద్‌పవార్ ఎన్నికల అక్రమానికి పాల్పడడ్డాడని ఔరంగాబాదు కోర్టు తీర్పుచెప్పింది. ఈ ఉత్తరం వ్రాసేనాటికి అయన పదవినుండి దిగే ప్రసక్తిలేదు అంటున్నారు. అలాగే మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని 1992 డిసెంబరులో రాజ్యాంగం 356 అధికరణం క్రింద ప్రభుత్వం రద్దుచేయడం చట్టవిరుద్ధమని జబల్‌పూర్ హైకోర్టు తీర్పుచెప్పింది. దీనితో న్యాయశాస్త్రపరంగా కేంద్రప్రభుత్వం ఇంకా బలహీనమైంది. వివరాలు మళ్ళీ రాస్తాను. అందాకా సెలవు.

– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ ఎం.ఏ.,పిహెచ్.డి.,– చారిత్రక నవలాచక్రవర్తి, –ఏప్రిల్ 22, 1993.

2-2-647/132B, Central Excise Colony, Hyderabad - 500 013, A.P. INDIA, Phone: 614668.

This page is donated by the Law Office of
**Elizabeth Anne Lamb**
277 Broadway, Suite 1308, Corner of Chambers St. & Broadway
New York, NY
**Tel: (212) 385-0222, Fax: (212) 766-0077**

# పోటీ

- వి. ప్రతిమ

'తెలుగు కళాసమితి' న్యూజెర్సీ, రాజాలక్ష్మీఫౌండేషన్ వారి కథల పోటీలో బహుమతి పొందిన కథ

ఆరేళ్ళ అభినయ కళ్ళల్లో నీటి పొరను చూసి కదిలిపోతూ "ఏమైందిరా?" దగ్గరికి తీసు కుంటూ ప్రశ్నించింది నిర్మల.

"మమ్మీ నాకు సెకండ్ ర్యాంకు" ఈసారి అభినయ కళ్ళల్లో దాగి ఆ పిల్ల గొంతుని రుద్ధం చేయడం ఇష్టం లేని కన్నీళ్ళు చప్పున బయటకొచ్చేశాయి.

"అలాగా" అంది నిర్మల ఒకింత నిరాశగా.

నిర్మలకి అభినయ్ ఒక్కగానొక్క కూతురు. ఆ పిల్ల పుట్టినప్పుడు ఆపరేషను చేయాల్సి రావడంతో నిర్మల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింది. దాంతో ఇక పిల్లలే వద్దని నిర్ణయించుకున్నారు నిర్మల, భానుచందర్ లిరువురూ.

అభినయ ఏకైక తనయ కావడంతో అమ్మాయి భవిష్యత్తు నిర్మాణం కోసం అహర్నిశలూ పునాది వేస్తూంటుందామె. ఆ పిల్ల ప్రతి కదలికా అపురూపంగా తోస్తుంది నిర్మలకి.

అభినయ ఫస్ట్‌క్లాస్ చదువుతోంది.

అభినయ స్కూల్లో ప్రవేశించిన తరువాత ఇందాకా అన్నీ ఫస్టు ర్యాంకులే. ఎల్.కె.జి., యు.కె.జి. లో అభినయ స్కూల్ ఫస్ట్. అటువంటిది ఫస్ట్‌క్లాస్ కొచ్చాక, అదీ మొదటి యూనిట్ టెస్ట్‌లో తనకి సెకండ్ ర్యాంకు రావడం అభినయకి ఎంతో అవమానంగా తోచింది. అందునా ఆ పిల్ల ఎంతో ఉత్సాహపూరితంగా, డామినేటింగ్‌గా వుంటుంది. తనకంటే మరొకరికి ఒక మార్కు ఎక్కువ రావడం ఆ పిల్లకి తీరని అవమానం.....

"ఫస్ట్ ర్యాంకెవరికి?" ప్రశ్నించింది నిర్మల.

తల్లి గొంతులో నిరాశని చప్పున గుర్తించిన అభినయకి మరింత బాధగా అనిపించింది.

"ఫస్ట్ ర్యాంకెవరికి?" మళ్ళీ ప్రశ్నించింది నిర్మల.

"అనిత అని కొత్తగా వచ్చిందో అమ్మాయి... తనకి" అనిత అన్న పేరు పలకడమే ఇష్టం లేనట్లుగా, అసహ్యంగా పలికిందా పిల్ల,

"ఎన్ని మార్కులొచ్చాయి?"

"నా కంటే ఒక మార్కు ఎక్కువొచ్చింది" ఈసారి వెక్కి వెక్కి ఏడ్చేసింది అభినయ.

నిర్మల చప్పున స్పృహలోకి వచ్చేసింది.

పసిపిల్ల తెలిసీ తెలీక మరెవరికో ఫస్ట్ ర్యాంకు వచ్చినందుకు జీవన్మరణ సమస్యలా దిగులు చెందుతూంటే, ఓదార్చాల్సింది పోయి, 'ఫస్ట్ ర్యాంకెవరికీ, ఎన్ని మార్కులొచ్చాయి?' అంటూ గుచ్చి గుచ్చి ప్రశ్నించడం...

"అభీ" అంటూ కూతుర్ని దగ్గరికి తీసుకుంది.

"ఛ...ఛ... ఏడవకూడదమ్మా... ఇప్పుడేమైందనీ?"

"ఇన్నాళ్ళూ అంటే మీ క్లాసులో నీతో పోటీ పడి చదివే వాళ్ళే లేక పోయారు.ఇప్పుడు అనిత అనే ఓ కొత్త అమ్మాయి వచ్చింది. దీంతో నీకు మంచి కాంపిటీషన్ అన్నమాట... పోటీ లేనిదే ఏ విద్యకయినా రాణింపు వుండదురా... అసలీ ప్రపంచమే పోటీ ప్రపంచం.... కాంపిటీటివ్ వరల్డ్.... ఒక్క మార్కే కదా నీ కంటే అనితకి ఎక్కువొచ్చింది. ఈసారి నువ్వు మరింత బాగా చదివి అనిత కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకోగలవు. నిజం అభీ! నెక్స్ట్ యూనిట్ టెస్ట్‌లో నీకే ఫస్ట్ ర్యాంకొస్తుంది" కూతురి కళ్ళు తుడుస్తూ అనునయంగా చెప్పింది నిర్మల.



"నిజంగానా మమ్మీ"

"అవునురా... తప్పకుండా నీకే ఫస్ట్ ర్యాంకు. పద స్నానం చేద్దూ గాని"

తల్లి ఓదార్పు అభినయ మీద బాగా పని చేసింది. అప్పట్నుండీ మరింత ఎక్కువగా కష్టపడి చదవసాగింది... నిర్మల కూడా మామూలు సమయంలో కంటే ఎక్కువ శ్రద్ధ తీసుకోసాగింది కూతురి మీద.

అయితే దురదృష్టవశాత్తూ రెండో నెలలో జరిగిన యూనిట్ టెస్ట్‌లో

కూడా అనితకే ఫస్ట్ ర్యాంక్ రావడం జరిగింది. అది కూడ సరిగ్గా ఒకే ఒక మార్కు తేడాతో.

అభినయని ఓదార్చడం చాలా కష్టమయిపోయింది నిర్మలకి.

కూతురి నిరాశా, నిస్పృహలు చూసి భార్య మీద మండిపడ్డాడు భానుచందర్.

"ఛ... ఛ... ఏమిటిది నిర్మలా!

ఫస్ట్ ర్యాంకు రావడమే జీవిత ధ్యేయంలా తయారుచేశావు దాన్ని. మంచి మార్కులు తెచ్చుకోవాలని చెప్పడం వరకూ అయితే సరే కానీ ఫస్ట్ ర్యాంకు తెచ్చుకోనట్టయితే ఏవో కొంపలు మునిగిపోతాయన్నట్లుగా... అదే పనిగా తరిమికొట్టకూడదు పిల్లల్ని. అసలీ కొత్తతరం భారమైన చదువుల గొడవలో పడి సహజమైన బాల్య జీవితాన్ని ఎంతగానో కోల్పోతోందని మేధావులంతా గొడవ పెట్టేస్తుంటే ఇదిగో నీ లాంటి తల్లులు చదువూ... చదువూ... అంటూ ఫస్ట్ ర్యాంకు కోసం పిల్లల్ని ముల్లు కర్రతో పొడుస్తున్నారు.

నిమ్మీ... ఇదేమంత మంచి పరిణామం కాదు. చూడు పాప ఎలా అయిపోయిందో, వడలిపోయి అదే దిగులుతో జ్వరం తెచ్చుకుంది" అభినయ ఒంటి మీద చేయి వేసి చూస్తూ భార్యని విసుక్కున్నాడు భానుచందర్.

"ఇందులో నేను చేసిందేముందండీ.... దాన్ని కూర్చోబెట్టి చదివించి ఫస్ట్ ర్యాంకు కోసం ప్రయత్నించడం నా తప్పా! తన బిడ్డకి మంచి మార్కులు రావాలని ఏ తల్లికి మాత్రం వుండదు చెప్పండి?" నిర్మల అహం దెబ్బతింది. పైకి అలా అందే కానీ, కూతురు మరీ అంత నిస్పృహతో జ్వరం తెచ్చుకోవడం ఆమెకీ బాధగానే వుంది.

"ఫస్ట్ ర్యాంక్ రావడమే తెలివితేటలకి కొలబద్ద కాదు నిమ్మీ... నీలాటి తల్లులు ఎంతో మారాల్సి వుంది" భార్యని చూసి మనసులోనే బాధపడుతూ కూతుర్ని డాక్టరు వద్దకి తీసుకెళ్ళాడు భానుచందర్.

ఆ రాత్రంతా మూసిన కన్ను తెరవలేదు అభినయ.

భార్యా భార్తలిరువురూ నిద్ర లేకుండా చెరో ప్రక్క కూర్చున్నారు...

అర్థరాత్రి దాటిన తరువాత కన్ను తెరిచింది అభినయ.

"అమ్మా మంచినీళ్ళు"

వెంటనే హడావిడిగా లేచి వెళ్ళి కూతురికి మంచినీళ్ళు తాగించింది నిర్మల.... ఈ హడావిడికి కుర్చీలో కూర్చుని ముందుకు జోగుతోన్న భానుచందర్కి మెలకువ వచ్చింది.

"పాపా కొంచెం పాలు తాగుతావా?" అంటూ భార్య కేసి తిరిగి....

"నిమ్మీ పాలు వేడి చేసి తీసుకురా" చెప్పాడు.

వెంటనే నిర్మల వంట గదికేసి నడిచింది.

"డాడీ" పిలిచింది అభినయ.

"ఏంటమ్మా" అభినయని అపురూపంగా దగ్గరికి తీసుకుంటూ ప్రశ్నించాడు భానుచందర్.

"డాడీ..."

"చెప్పరా... ఏం కావాలి?"

"డాడీ... నేను రేపు అనితని మనింటికి తీసుకువస్తాను..."

"అలాగేనమ్మా" అనితనీ, ఆ పిల్లకి వచ్చిన ఫస్ట్ ర్యాంకునీ మర్చిపోలేని కూతురి కేసి జాలిగా చూస్తూ చెప్పాడు భానుచందర్.

"అది కాదు డాడీ... రేపు అనితని మంచి మాటలతో మనింటికి తీసుకొస్తాను... డాడీ... డాడీ మనం అనితకి విషమిచ్చి చంపేద్దాం డాడీ... అప్పుడిక ఎప్పటికీ నాకే ఫస్ట్ ర్యాంకు"

హతాశుడైన భానుచందర్ నోట మాట రాక, కూతురి కేసి నిర్జీవంగా చూస్తుండిపోయాడు.

కూతురికి పాలు తీసుకొస్తున్న నిర్మల ఆపాదమస్తకం కంపించిపోవడంతో ఆమె చేతిలోని గ్లాసు కిందపడి పాలు నేలపాలయ్యాయి. షాక్ తిన్నట్లుగా అక్కడే నేల మీది కొరిగిపోయిందామె.

ఈ పోటీ ప్రపంచంలో ప్రతీ విషయంలో నేనే నెంబర్ వన్ కావాలంటూ పెడుతోన్న పరుగుల మూలంగా పెరుగుతోన్న నేర ప్రవృత్తి... ఇంత పసి వయసులో మరో ప్రాణిని హత్య చేయాలన్న ఆలోచన కలగడం, చుట్టూ వున్న సినిమాలు, టి.వి.లు... మనిషిని మరో మనిషి చంపడమన్నది సహజసిద్ధమైనదిగా, ఎంతో తేలికయిన విషయంగా చూపెట్టడం.... అసలు మనిషిలో మానవత్వమన్నది నశించి ఏ మార్గంలో ఈ ప్రపంచం నడుస్తోంది అన్నది ఆలోచిస్తూంటే భానుచందర్ తల నరాలు చిట్లిపోతున్నట్లుగా వున్నాయి.

ఆ నిశిరాతిరి, రుద్రవీణలు విషాద గీతాలాలపించే వేళ, తోడేళ్ళు నిద్ర లేచి ఆవురావురుమంటూ జంతువులకై వేటాడే వేళ, అడవి దారులు రక్తంతో తడిసే వేళ... కూతుర్ని చూస్తూంటే భానుచందర్కి వెన్నులో నుండి సన్నని ప్రకంపన బయల్దేరింది!




"ఈనెల యాభై రూపాయలిస్తాము. వచ్చే నెల వంద రూపాయలిస్తాను సరేనా?" అన్నది ఇంటావిడ.

"అలాగేం! అయితే వచ్చే నెల నుంచే పనిలోకి వస్తాను సరేనా" అన్నది పనిమనిషి.

— శ్రీకొండ, ఎర్రబోడు



# When you journey home, discover the India you've never seen.

India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.




**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ____________________

Address ____________________

City ________ State ________ Zip ________

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# ప్రశ్న

తెలుగు కథామణి మ్యాజిక్స్-రాజాలక్ష్మి ఫౌండేషన్ వారి కథల పోటీలో బహుమతి పొందిన కథ

ఎస్. మూర ప్రహ్లాద

ఆస్పత్రి ఆవరణమంతా హడావుడిగా వున్న ఉదయపువేళలో, ఆ ఆస్పత్రి ప్రహరీగేటు దాటి లోపలికి అడుగుపెట్టారు వెంకటలక్ష్మి, ఆమె భర్త నారాయణ.

వారిద్దరూ అక్కడికి కలిసేవచ్చినా, ఎందుకు వచ్చారనే విషయం నారాయణకు మాత్రమే తెలుసు.

అక్కడికి ఎందుకు వచ్చిందీ తెలియని లక్ష్మి మనసంతా ఉత్కంఠత నెలకొని వుంది.

వాళ్ళిద్దరూ అలా ఆస్పత్రి లోపలికి వెళ్ళాక లక్ష్మిని బయటే కూర్చోమని చెప్పి నారాయణ ఓ డాక్టర్ గదిలోకి వెళ్ళి ఏదో మాట్లాడి చీటీ రాయించుకొని వచ్చాడు.

వారిద్దరి సంభాషణలో ఎక్కువగా ఇంగ్లీషు వుండటంతో వారేం మాట్లాడిందీ ఆమెకు అర్థంకాలేదు.

డాక్టర్ ఇచ్చిన చీటీ తీసుకొని లక్ష్మిని ఓ గదిలోకి పిల్చుకెళ్ళి, అక్కడున్న లేడీడాక్టర్‌కు చీటీ అందించాడు నారాయణ.

ఆమె దాన్ని చదివి తలపంకించి, తర్వాత లక్ష్మిని ఆపాదమస్తకం పరిశీలనగా చూసి, ఓ నర్సుతోపాటే ఇంకో గదిలోకి తీసుకెళ్ళింది.

అక్కడున్న కత్తులు, కటార్లు చూసాక తాను వచ్చింది ఓ ఆపరేషన్ థియేటర్లోకి అని గ్రహించింది లక్ష్మి. దాంతోపాటే ఆమె మనసులో తెలియని ఆందోళన, భయం మొదలయ్యాయి.

తనతోపాటు అక్కడిదాకా వచ్చి వెనక్కి వెళ్ళిపోతున్న భర్త అప్పటికైనా విషయమేమిటో చెప్తాడని ఆత్రంగా, బేలగా అతని ముఖంలోకి చూసిందామె.

ఆ చూపును అర్థంచేసుకున్నా, అతను విషయమేమిటో చెప్పలేదుగానీ "ఏం కాదులే ధైర్యంగా వుండు" అని మాత్రమే చెప్పి వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళిపోయాక, డాక్టర్ తన పని తాను చేస్తూ అడిగింది.

"నీకెంతమంది పిల్లలు" ... అని

డాక్టరు చేస్తున్న పనితో బిక్కచచ్చిపోతున్న లక్ష్మి ధైర్యాన్ని దొరకబుచ్చుకుంటూ బదులిచ్చింది "ఒక్కడే బాబు, రెండేళ్ళు వుంటాయి వాడికి" అని.

"ఒక్క పిల్లాడే చాలనుకున్నావా? తెలివైనదానివే" అంటూ డాక్టర్ మెచ్చుకుంది.

అప్పటికిగానీ లక్ష్మికి అర్థంకాలేదు, తనకేఆపరేషన్ జరగబోతోందో, అది అర్థమైన మరుక్షణం ఆ ఆపరేషన్ టేబుల్‌పై నుండి లేవాలనుకుందామె.

కానీ అంతలోనే తన కళ్ళముందు భర్త ముఖం, అతని కళ్ళలోని కాఠిన్యం గుర్తుకురాగానే కదలకుండా అలాగే వుండిపోయింది.

* * *

ఏ విషయంలోనైనా వెంకటలక్ష్మికి భర్తమాటంటే వేదవాక్కు.

ఆమె పెళ్ళి అయి మూడేళ్లు గడిచినా, రెండేళ్ళ బిడ్డకు తాను తల్లిగా మారినా ఆమెకు భర్తపైని భక్తిభావం తగ్గలేదు.

అలాగని అతను ఆమెను పువ్వుల్లో పెట్టుకొని చూస్తాడనీ కాదు, చండశాసనుడిలా శాసిస్తాడనీ కాదు. తల్లిలేని బిడ్డ అని లక్ష్మిని అల్లారుముద్దుగా పెంచిన ఆమె తండ్రి పరంధామయ్య, అల్లుడు అడిగిన కట్నంకోసం వున్న ఇల్లు అమ్మేసి పరాయిపంచన చేరాడు.

అయినా ఎంత కట్నం తీసుకుంటేమటుకు అక్షరంముక్కరాని తనను, బాగా చదువుకొన్న చిన్న ఉద్యోగం చేసుకుంటున్న నారాయణ పెళ్ళి చేసుకోవడమే అతని గొప్పతనమని తలపోస్తుందామె. ఆ భావనతోనే అతని సంపాదన తామిద్దరూ సుఖంగా వుండటానికి చాలకపోయినా, కట్నంగా వచ్చిన సొమ్ము, పుట్టింటి నుండి తను తెచ్చుకున్న సొత్తును అతని అవసరానికి వాడేసుకున్నా, చదువురాని బైతంటూ అవమానపర్చినా లక్ష్మికి భర్తపైని గౌరవభావం తగ్గలేదు.

నారాయణకూ ఆమె ధోరణి అర్థమైపోవడంతో ఆమెను మరింత నిర్లక్ష్యంగా చూడటం మొదలుపెట్టాడు. తనేంచేసినా ఆమె ఎదురుచెప్పదనే కనీసం మాటవరసకైనా ఏమీ చెప్పకుండా ఆమెను ఆపరేషన్‌కోసం పిలుచుకువచ్చాడు.

ఆమె కూడా అతని నమ్మకం వమ్ముచేయకుండా తన మాతృత్వాన్నే వదులుకుంది.

* * *

ఆపరేషన్ చేయించుకొని ఇంటికి తిరిగి వచ్చాక, ఈ విషయం తెలిసి లక్ష్మి తండ్రి పరంధామయ్య కూతురింటికి వచ్చాడు. అతనొచ్చిన సమయంలో నారాయణ ఇంట్లో లేడు.

ఆ చిన్ని ఇంటి హాల్లో చాప పర్చుకుని నీరసంగా పడుకొని వున్న లక్ష్మి, తండ్రిని చూసి లేవబోయింది. కానీ ఆయన ఆమెను లేవకుండా వారించి, అక్కడే చతికిలపడ్డాడు.

పిల్లలంటే ప్రాణంపెట్టే తన కూతురు పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ ఎందుకు చేయించుకొని వుంటుందో ఆయనకు అర్థంకాని విషయమేమీ కాదు.

అందుకే కూతుర్ని చూస్తూ అప్రయత్నంగానే కంటతడిపెట్టుకున్నాడాయన.

అదిచూసి తన మనసులోనూ బాధ పరవళ్ళు తొక్కినా, దానిని అణచిపెట్టుకుంటూ తండ్రిని ఊరడించింది లక్ష్మి.

"అదికాదమ్మా, నువ్వు..." అంటూ ఏదో చెప్తున్న ఆయన గొంతు జీరబోయింది.

"నాన్నా నువ్వు అనవసర భయాలు పెట్టుకోకు,నేనిష్టపడే ఈ ఆపరేషన్ చేయించుకున్నా..?" అని చెప్పి"నువ్వెలా వున్నావు నాన్నా" అంటూ మాట మార్చింది లక్ష్మి.

"చావలేక బతికున్నా తల్లీ...' రుద్ధ కంఠంతో బదులిచ్చాడాయన.

మరికాసేపు అవీ, ఇవీ మాట్లాడి, ఉయ్యాల్లో నిద్రపోతున్న మనవడిని మురిపెంగా చూసి, కళ్ళు తుడుచుకుంటూ బయటపడ్డాడు పరంధామయ్య. అదే ఆయన ఆఖరుసారిగా ఆ ఇంటికి వచ్చి వెళ్ళడం. ఆ తర్వాత ఈ లోకం నుండే నిష్క్రమించాడు.

* * *

కాలం ఎవరినీ లెక్కచేయకుండా పరుగుతీసింది. చూస్తుండడగానే నాలుగు వసంతాలు కాలచక్రాల క్రిందపడి నలిగిపోయాయి.

ఈ నాలుగేళ్ళూ లక్ష్మి, నారాయణల జీవితంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఏదో చిన్న ఉద్యోగం చేసుకొనే నారాయణ రాజకీయాలవైపు మళ్ళడంతోపాటు, ఆ ప్రాంతంలో వుండే ఓ ఛోటానాయకుడి బంటుగా మారిపోయి ఉద్యోగాన్ని నిర్లక్ష్యం చేయడంతో అది కాస్తా ఊడిపోయింది. నాయకుల ప్రాపకంతో అప్పుడప్పుడూ తెచ్చే మొత్తాలతో ఇల్లు గడవడం కష్టంగా మారిపోయింది. అలాగే అతను ఇష్టమొచ్చినప్పుడు ఇంటికి రావడం, లేకపోతే ఒకటి రెండురోజులు అసలు కనిపించకుండా పోవడంతో లక్ష్మికి ఒంటరితనమే మిగిలింది.

ఆమె చీకటి జీవితాన మిగిలిన కాంతి ఆమె ఒక్కగానొక్క బిడ్డ రాజేష్. అయితే వాడికీ ఆరేళ్ళు రావడంతో వాడు తనలాగా చదువు రానివాడు కాకూడదంటూ, వాడ్ని స్కూల్‌కు పంపించిందామె. రాజేష్ స్కూల్‌కు వెళ్లడం మొదలుపెట్టాక అతను స్కూల్‌కు వెళ్ళి మళ్ళీ తిరిగివచ్చేంతవరకూ వాడి రాకకోసం ఎదురు చూసేది. రాజేష్ స్కూల్ నుండి వచ్చాక ఆ పసివాని మాటలు వింటూ, వాడితో కబుర్లు చెబుతూ అన్నం తిన్నాననిపించేది

ఇరవైమూడేళ్ళ లక్ష్మి కష్టాల తాకిడికి ముప్పై ఐదేళ్ళ ముదితలా ఎండిపోయినా, జీవచ్ఛవంగా నైనా బ్రతికి వుందంటే ఆ పసివాడే కారణం.

కానీ ఆమెలో ఆపాటి సంతోషాన్ని చూసి కూడా విధి ఓర్వలేకపోయింది.

* * *

ఆరోజు సాయంత్రం స్కూల్ నుండి ఇంటికొస్తూ రోడ్డుదాటబోయిన రాజేష్ ఓ రాకాసి బస్సు తాకిడికి బలైపోయాడు.

ఆ వార్త వినగానే లక్ష్మి ఏడుస్తూ కుప్పకూలిపోయింది. ఆ తర్వాత భర్త ఎప్పుడు వచ్చాడో, తన బంగారుకొండని, కలలపంటని మట్టిలో ఎలా కప్పెట్టారో కూడా తెలియనంతగా పిచ్చిదానిలా రోజులతరబడిగా రోదిస్తూ వుండిపోయింది. కానీ అలాంటప్పుడు కూడా భర్త ఆమెను ఓదార్చలేదు.

రాజేష్ మరణించిన ఓ నాలుగైదు రోజులకు ఎవరో కొందరు పెద్దమనుషులు వచ్చి నారాయణతో మాట్లాడటం, అతను లేని బాధ నటిస్తూ, వద్దు వద్దంటూనే వారిలో ఒకతను ఇచ్చిన నోట్లకట్టని అందుకోవడం గమనించిందామె.

ఆ క్షణానే లక్ష్మి తన భర్త నైజం ఏమిటో ఆకళింపు చేసుకోగలిగింది. అతను ఎలాంటి నీచానికి పాల్పడిందీ అర్థమైంది. కానీ అప్పుడు కూడా ఆమె పెదవి విప్పలేదు.

* * *



మరికొంతకాలం గడిచాక, ఎన్నడూలేని విధంగా ఓరోజునతన భర్త బయటికి ఎక్కడికీ వెళ్ళకుండా ఇంట్లోనే వుండిపోవడం లక్ష్మికి ఆశ్చర్యం కలిగించింది. అప్పడప్పడే తను బిడ్డ పోయిన దుఃఖం నుండి కోలుకుంటోంది.

పగలంతా నారాయణ లక్ష్మితో ఏదో చెప్పాలని ప్రయత్నించి, మళ్ళీ రాత్రి భోజనాలు అయ్యాక మెల్లిగా నోరు విప్పాడు.

"లక్ష్మి ... నీతో ఓ విషయం చెప్పాలనుకుంటున్నాను" నాందిగా అన్నాడతను.

'ఏమిటి?'అన్నట్టు చూసిందామె అతనివైపుకు.

"చూడు లక్ష్మి, నేనిలా అంటున్నానని బాధ పడవద్దు. నా పరిస్థితి అర్థంచేసుకో, ఇప్పడు రాజేష్ పోవడంతో నాకు వంశాంకురం అంటూ లేకుండాపోయింది. పోనీ ఇకముందు ఇంకొకడు పుడతాడా అంటే నీకా అవకాశం లేదు. అందుకని నేను మళ్ళీ పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను" ... ఎటో చూస్తూ చాలా మామూలుగా చెప్పాడతను.

"నేను రెండోపెళ్ళి చేసుకుంటే అప్పడు నువ్వు నాతోపాటుగా ఈ ఇంట్లో వుండలేవుకదా... అలాగని నీకు అన్యాయం చెయ్యను.

> నా బిడ్డ బస్సు కింద పడి చచ్చిపోతే, వాడి చావుకు ఖరీదు కట్టి ఆ బస్సు వాడి దగ్గర్నుంచీ డబ్బు తీసుకున్నప్పడే నా దృష్టిలో నువ్వు చచ్చిపోయావు. నా బిడ్డ ప్రాణానికి కట్టిన ఖరీదులో నుంచీ ఐదు వేలు పారేసి నన్ను వదిలించుకోవాలనుకుంటున్నావా?

నువ్వు స్వంతంగా బతుక్కోవడానికి ఐదువేలు ఇస్తాను."

ఇక నీదారి నువ్వు చూసుకుంటే నీ ముఖాన ఇంత ముష్టిపడేస్తానని పరోక్షంగా చెప్పి ఇక ఏమంటావ్? అన్నట్లు ఆమెవైపు చూసాడతను.

తన మాటలు వినగానే లక్ష్మి కన్నీళ్ళపర్యంతమైపోతూ తన కాళ్ళు పట్టుకుంటుందని అతను భావించాడు.

కానీ అలా జరగలేదు. తొలిసారిగా ఆమె మొగుని ఎదుట తలెత్తి నిలబడి బదులిచ్చింది.

"నా బిడ్డ బస్సు కిందపడి చచ్చిపోతే వాడి చావుకు ఖరీదుకట్టి ఆ బస్సువాడి దగ్గర్నుండి డబ్బు తీసుకున్నప్పడే నువ్వు నా దృష్టిలో సచ్చిపోయావ్. ఇప్పడు నా బిడ్డ ప్రాణానికి కట్టిన ఖరీదు సొమ్ములో నుండి ఐదువేలుపారేసి నన్ను వదిలించుకోవాలనుకుంటున్నావా?" సూటిగా అడిగిందామె.

నిప్పలు కురుస్తున్నట్లు లక్ష్మి కళ్ళల్లోకి చూడలేకపోయాడు నారాయణ.

| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

## V. RATAN PRASAD'S BIO-DATA

1958 సంవత్సరంలో All India Radio, Hyderabad లో Staff Artist గా appoint అయినా, అంతకు పూర్వమే, 1952 నుంచీ casual artist గానూ, 1956 నుంచీ monthly contracts మీదా పని చేస్తుండేవారు. 1956 తర్వాత, మద్రాస్ నుంచి న్యాపతి రాఘవ–రావు, కామేశ్వరి (రేడియో అన్నయ్య, అక్కయ్య)గార్లు మద్రాస్ నుంచి transfer అయి హైదరాబాద్ వచ్చారు...అప్పటినుంచీ కామేశ్వరిగారికి assist చేస్తుండేవారు. Announcements కి యీామె voice బాగుం–టుందని, 1960 లో Announcer గా select చేశారు. 1950, 60 decadesలో రేడియో programmes అన్నీ live broadcasts గానే వుండేవి. అంచేత ఆ రోజుల్లో సంగీత విద్వాంసులైన M.S. సుబ్బులక్ష్మి, G.N. బాల సుబ్రమణ్యం మొదలైన వారి కచేరీలకు stage మీద programmes జరుగుతుంటే announcements యివ్వడం యీామె వంతు. ఆ programmes simultaneous గా AIR లో broadcast అయ్యేవి. అలాగే జాతీయ కవి సమ్మేళనం, ఉగాది కవి సమ్మేళనం మొదలైనవి.

ఆ రోజుల్లోనే స్త్రీల కార్యక్రమాల్లో – 'వన్నెల విసనకర్ర సలహాలు' అనే శీర్షికతో స్త్రీలకు అందాలు, అలంకరణలు గురించి చెప్పడం (తానే వ్రాసి present చేయడం); భారత–చైనా యుద్ధం రోజుల్లో 'హంస సందేశం' అనే శీర్షికతో – ఒక సైనికుడు warfront నుంచి తన భార్యకు వ్రాసిన జాబుల రూపంలో...అక్కడి అనుభవాలు, తాము మాతృదేశాన్ని రక్షించడానికి చేసే ధర్మ యుద్ధం గురించి...జాతిని ఉత్తేజ పరిచేటట్లు, చైతన్యవంతులను చేసేటట్లు...ఆ సైనికుడు తన భార్యకు వ్రాసిన జాబుల రూపంలో...రతన్ ప్రసాద్ తాను వ్రాసి AIRలో మహిళా సమాజం కార్యక్రమంలో present చేసేవారు. ఈ కార్యక్రమాలు ఆ రోజుల్లో ఎంతో popular అయ్యాయి.

అలాగే 'అమ్మ ఒడిలో' అనే శీర్షికతో చిన్న పిల్లలకు కథలు చెప్పడం కూడా. మరి, 'వీణ చెప్పిన కథలు' అని కథలు చెప్తుంటే, మంచాల జగన్నాధరావుగారు వీణపై ఆయా జంతువుల, పక్షుల శబ్దాలు పలికించేవారు.

ఎన్నో రేడియో నాటికలు, నాటకాల్లో పాల్గొనడం (సత్యభామ, సక్కుబాయిలాంటి నాటకాల్లో కూడా)...ముని మాణిక్యం నరసింహారా–వుగారి 'కాంతం' పాత్ర ధరిస్తే, 'కాంతం' మళ్ళీ బతికి వచ్చినట్లుందమ్మా అనేవారు.

On stage: Central Government Employees Welfare Association (Hyderabad) వాళ్ళు ప్రతి సంవత్సరం నాటకాల పోటీలు నిర్వహిస్తారు. వరసగా మూడు సంవత్సరాలు పాల్గొని, మూడుసార్లూ దియ. తినిఖ. బహుమతి పొందింది, రతన్ ప్రసాద్

రేడియోలో చదవడం: 'శిరోమణి రామాయణం' చదివినా, దాశ–రథి రంగాచార్య 'చిల్లర దేవుళ్ళు' ( Telugu dialect) నవల చదివినా, ద్వివేదుల విశాలాక్షి 'వైకుంఠపాళి' నవల చదివినా, శ్రోతల నుంచి అభి–నందనలతో వుత్తరాలు అనేకం! అలాగే 'స్వాతంత్ర్యోద్యమంలో స్త్రీల పాత్ర' అనే headingతో తెలుగు స్త్రీలగురించి రేడియోలో serialగా చెప్పినదానికి ఎన్నో జాబులు, అభినందిస్తూ వచ్చేవి.

Announcements యివ్వడంలో కూడా యీామెకు ఒక speciality వుందనీ 'Voice of Hyderabad' అని క్రొత్తపల్లి వీరభద్రరావుగారు అనేవారు.

'అర్ధాన్ని స్ఫుటంగా చెవికెక్కించే ఉచ్చారణ రీతి – వాక్యాన్ని మధురంగా మనసుకు పట్టించే అభివ్యక్తి సరళి, శ్రీమతి రతన్ ప్రసా–ద్‌కు పెట్టని సొమ్ములు...ఆకాశవాణి ఆమె గళ గాంభీర్యంతో సముదాత్త వాణి అయ్యింది.' అని సి. నారాయణ రెడ్డి(సి.నా.రే.) గారి అభినందన!

రచయిత్రిగా: రేడియోలో కథలు వ్రాసి చెప్పడమే కాకుండా, నవ్య సాహితీ సమితి వారి నవలల పోటీలో 'ఆవలి తీరం' అనే నవలకు ప్రథమ బహుమతి; 'స్వాతి' (monthly magazine) నవలల పోటీల్లో 'ఎప్పటికీ మీకేమీ కాను', 'తెర తొలగింది' అనే నవలలకు బహుమతులు వచ్చాయి.

సన్మానాలు: రాజమండ్రి, అనంతపురం, కర్నూలు, నంద్యాల, వనపర్తి, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, భువనగిరి, గుడివాడ మొదలైన చోట్ల సన్మానాలు జరిగాయి. 1990లో హైద్రాబాద్‌లో ' అభినందన' సంస్థవాళ్ళు Best announcer గా సత్కరించారు.

1962 నుంచి All India Radio (Hyderabad)లో కార్మికుల కార్యక్రమంలో Stock character – కొన్ని సంవత్సరాలు 'రమ–ణక్కగా', తర్వాత మొన్న మొన్నటి వరకూ 'చిన్నక్క'గా ప్రతి తెలుగు యింటికి ఒక ఆత్మీయురాలుగా – ఏ ఒక్క ఆదివారం అయినా రేడియోలో 'చిన్నక్క' రాకపోతే...అనేక వుత్తరాలు...enquiry చేస్తూ AIRకు వచ్చేవి...అంటే తెలుగువారికి – రతన్ ప్రసాద్ అనే పేరుకంటే 'చిన్నక్క'గానే ఎక్కువ తెలుసు. అందుకే – 1978లో దివి సీమలో తుఫాను వచ్చినప్పుడు – తానూ, తన బృంద సభ్యులు–ఏకాంబరం, బాలయ్య (యీ యిద్దరూ కార్మికుల కార్యక్రమంలో తన సహ కళా–కారులు)లతో పేద జిల్లా అయిన మహబూబ్ నగర్ జిల్లాలో stage programmes యిచ్చి 10వేల రూపాయలు, ఆ నాటి Chief Minister శ్రీ జలగం వెంగళరావుగారికి అందజేయగల్గింది.

దాదాపు 30 సంవత్సరాలు కార్మికుల కార్యక్రమంలో stock characterగా వుండి...రేడియోలో Announcerగా...creative artistగా...stage artistగా యెంత చేసినా, రచయిత్రిగా యింతో అంతో అనుభవం వున్నా...అన్నింటి కంటే ముఖ్యంగా రేడియో 'చిన్నక్క'గా తెలుగు శ్రోతలపై ముద్ర వేసి...చెరగని ముద్ర వేసి selection grade announcer గా నవంబర్ 9, 1992 నుంచీ retire అయ్యారు. ✭

### ఏ పూలతో

ప. ఏ పూలతో నిన్ను
పూజింతు స్వామి
నీ నామమే తలచి
నా తనువు మరచి....।ఏ పూలతో।

చ। ప్రతిదినము నీకై
పసిడి పుష్పాలు
నీ పాదములచెంత
ఏల పూజింతూ.....।ఏ పూలతో।

చ। నిరువేద నేనైన
కరుణించ లేవా
కలువపూవులు నీకు
పూజచేయంగ......।ఏ పూలతో।

చ। ముల్లోకముల నేలు
ముక్కంటి దైవమా
చేతులెత్తి నీకు
శరణంటి స్వామి.....।ఏ పూలతో।

— నాగలక్ష్మి కొంకపాక
*Schiller Park, IL*

## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

*** SPECIALIZING IN DIABETES ***

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

## ATTENTION PHYSICIANS!!!



MEDICAL CLAIMS PAPERWORK?

We take care of it all!



- Electronic claims processing
- Complete billing service
- Office computer assistance
- Electronic claims computer modules
- Payment made to doctor or patient
- Patient billing and paperless
- Insurance processing

MEDICAL CLAIMS SHOULD NOT BE A BURDEN.

EFFICIENT MEDICAL BILLING, INC.
P.O. Box 5745
Trenton, NJ 08638-0745
(609) 883-3989

# *Estate Planning*

**Ram Kolluri, CFP*** offers:

- Design of wills, trusts, and estate plans
- Two decades of experience
- Personalized service
- References of many satisfied customers
- Free initial consultation

**1-800-637-9955**

**Individual Asset Planning Corporation**
Financial Planning & Investment Advisors
103 Carnegie Center, Suite 100
Princeton, NJ 08540

* *Admitted to the Registry of Financial Planning Practitioners*

**MATRIMONIALS..MAY 1993**

**F93035203:** Correspondence invited from Dr. Engr. or any other equivalent educated boys of any caste for 23 yrs. 5'3", good looking doctor bride in India from Balija Naidu Caste. Pl. w.r.to the following addr.

**F93055301:** Correspondece invited from Dr., Engr., or other professional brahmin boys for a very fair, beautiful brahmin girl, 19, 5'3",B.Sc. Statistics, Bharadwajasa Gotra. Pl.w.r.t the follwoing address

**M93053201:** Arya Vysya Medical Graduate, 30 yrs. in India invites alliance from Arya Vysya Girl, U.S.Citizen, Resident/Student. Pl. contact (201) 515-0349.

**M93053301:** Arya Vysya Medical Resident in US, 30 yrs. invites alliance from Arya Vysya Girl, preferable a Medical Graduate. Pl. contact (201) 515-0349.

**M93053401:** Brahmin Med. Grad. MS, Neurosurgery, 5'8",32, handsome, at present in Madras Govt. serive, seeks alliance from educated and accomplished brahmin girls in US. Pl.w.r.t. the following add.

******************************

Address for Correspondence: 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent to be sent to the advertiser. **Please note that TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

******************************

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family. Please request them to become members.**

******************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**

******************************


Dr. Vijaya Radhakrishna, M.D., F.A.A.P.
announces with pleasure
the association of
Dr. Subramanyam Ganti, M.D., F.A.A.P.
in her Pediatric Practice
on July 6th, 1992

155 Stelton Rd.
Piscataway, NJ 08854
(908) 752-8442

Williamsburg Commons
Aver Court Bldg. 8B
East Brunswick, NJ 08816
(908) 390-7552


## సారాకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న నారి

సారా వ్యతిరేకంగా
నారీ ఉద్యమము సాగె నల్దిక్కుల ఈ
దారుణ వ్యసనంబును మన
సారా నిర్మూలనంబు జరిగించవలెన్.

త్రాగుబోతు తండ్రి తనయులకేరీతి
మార్గ దర్శకుడుగ మనగ జాలు?
పిల్లలను కరింత్రు పెద్దల సర్వదా
వర్తనమున తెలుపవలయు నీతి

పెండ్లి నాటి ప్రమాణముల్ వేడ్క దలచి
తననె నమ్మకు వచ్చి నర్ధాంగి లక్ష్మి
కంట తడిబెట్టకుండ సౌఖ్యముగ మనల
పీడ త్రాగుడు వ్యసనంబు వీడవలయు

'చంటి' పాల్లకైన చాలదే జీతంబు
కల్లు త్రాగ మనసు కలిగెనెట్లు?
ఏకవస్త్రలకట ఇల్లాలు పిల్లలు
కల్లుపాకె రాత్రి ఇల్లు తనకు

మద్యపాన నిషేద ముద్యమంబుగ మున్ను
పూజ్యుడౌ బాపూజీ మొదలుపెట్టె
స్వచ్ఛంద సేవకుల్ జనుల ఇండ్లకు వెళ్ళి
మాను కల్లని బ్రతిమాలినారు
కల్లుమాననండోయి కళ్ళుతెరవుడంచు
పల్లెల పట్నాల పాడినారు
సభలలో సినిమాల సర్వ ప్రచారాల
దేహము చెడునంచు తెలిపినారు

ఇల్లు వళ్ళును గుల్లచేయించు నట్టి
దుర్వ్యసనమిద్ది యని బుద్ధి తోచకుండె
దేశ సౌభాగ్యమును తీర్చి దిద్దుటకును
మద్యము వ్యసనమును రూపు మాపవలయు

సారాలలో ఒకకర్తీ
సారానిర్దోషి జనుల చంపిన వార్తల్
ఘోరములున్ వినియును ఈ
సారా త్రాగుడును మాన చలమదియేలా?

సతియు పతుల శాంతి సౌఖ్యాల మదినెంచి
బాలబాలికలదు భావినెంచి
కాంతలెల్ల నేడు కాళికాదేవిలై
ఉద్యమంబు నెరపుచున్నవారు

పగరకు వెనుజూప పసుపిచ్చి మరలను
విభు ననికంపిన వీరపత్ని
రాజ్యపాలనమున రణకౌశలంబున
భద్రకాళిని బోలు రుద్రమాంబ
నరకుని పరిమార్చ నారాచమును పూని
నారి సారించిన నారి సత్య
ఇంగ్లీషుతూటాల నెదిరించి స్వాతంత్ర్య
సమరంబు సల్పిన ఝాన్సిలక్ష్మి

సంఘ సంస్కరణోద్య మోహులైన
వనితలు సరోజినీ దుర్గాబాయి వంటి
వారి స్ఫూర్తిని చైతన్యవంతులగుచు
జయము సాధింత్రు మహిళలుత్సాహముగను

బడుగు వర్గాలవారి శుభంబునెంచి
ఈ మహోద్యమ ఫలసిద్ధి నెల్లప్రజలకు
బలము ఆయురారోగ్య సంపదలు కలుగ
త్రికరణంబుగ కృషిని సాధించవలయు

— **డి.ఏ.ఎల్.ఎన్. మూర్తి**
*Hyderabad, AP*

('యువభారతి' 1-11-92 తేదీన నిర్వహించిన 'కవిసమ్మేళనం'లో చదివినవి.)

# 6. అమెరికాలో మన ఉద్యోగాలు,జీవితాలు --- రిఫ్లెక్షన్స్

'శ్రీనివాస్', Rockland

మొన్న మా ఇండియాఫ్రెండ్స్‌తో పిచ్చాపాటీ మాట్లాడుతుంటే గుర్తొచ్చింది...అప్పుడే మనం చాలామందిమి, ఈదేశం వచ్చి 30 ఏళ్ళకు పైగా అయిపోయిందని. షష్టిపూర్తులు, 'పెళ్ళి సిల్వర్ జూబిలీ'లు దగ్గరపడుతున్నాయి. పిల్లల పెళ్ళిళ్ళుకూడా చేసిచూస్తున్నాం, మనుమలనెత్తుకుంటున్నాం కూడా! నిజానికి ఆలోచిస్తే కాలం ఇంత తొందరగా పరిగెడుతోందానని అనిపిస్తోంది. నిన్నకాకమొన్న మన కళ్ళముందు ప్రాకుతున్న మన పిల్లలు ఇప్పుడు యప్పీలుగా ఓ పెద్ద ఇల్లుకట్టుకుని, ఓ డాక్టరుపిల్లను (స్వదేశీ లేక ఎ.బి.సి.డి.) చేసుకుని 21వ సెంచరీలో అడుగుపెడ్తున్నారు. మరిప్పుడు మన జీవితాలకేం కొదవ అనడగవచ్చు. ఒక్కమాటలో చెప్పాలంటే మునుపే బాగుండేదనిపిస్తోంది. అప్పుడు ఏ చికాకులూ, చింతలూ లేవు. ప్రతి వీకెండ్ ట్రిప్స్, స్నేహితుల రాకపోకలు, అల్లం-బెల్లం కోసం 'ఏన్ ఆర్బర్'కు వెళ్ళడాలు ( 1960) - పిల్లలను కడుపుతోవున్నవాళ్లను, కన్నవాళ్ళను, ఇల్లు కొనుక్కున్నవాళ్ళను చూసి ముచ్చటపడిన రోజులవి. ఇప్పుడు ఈ 30 ఏళ్ళలోనూ, వూహించుకున్నవన్నీ మనం సమకూర్చుకున్నా - పెద్ద ఇల్లు, ఎన్నో కార్లు, వచ్చేపోయే జనం, ఇండియా పదేపదే వెళ్ళిరావడాలు, వాటితోపాటు అన్నిరకాల లోన్సు (మార్ట్‌గేజ్, కారు, పెర్సనల్, స్టూడెంట్ ఇవే కాకుండా మున్ముందు బేంక్రప్టీ, డివోర్సు - ఇంకా 'డెత్' లోను కూడా!) - 'అమెరికన్ వే ఆఫ్ లైఫ్' అని తెచ్చిపెట్టుకుని తీరుస్తున్నాం. జీవితాంతం తీరుస్తాం కూడా...ఇన్నీవున్నా ఏదో లోటు కనిపిస్తూనేవుంది. మన స్థితి ఇది.

ఇక మనమిత్రులందరూ (ఇండియా) సమకాలికులంతా డైరక్టర్లుగా, పద్మవిభూషణ్‌లుగా ఇంకా మరెన్నోగా - చాలామంది రిటైర్ అయి, పది సార్లు పనిమీద ప్రపంచం అంతా చుట్టబెట్టివచ్చి, వాళ్ళ చుట్టాలందర్నీ-కూడా సుఖపెడ్తున్నారు. వాళ్ళ పిల్లల్ని విజిట్‌చెయ్యడాన్కి ఇక్కడకు వస్తుంటే సగర్వంగా, మనం అసూయపడవల్సిన రోజులు వస్తున్నాయి. 30 ఏళ్ళపైగా పనిచేస్తున్నా, మనవుద్యోగాలు వుంటాయో వూడుతాయో తెలీని రోజులివి. పేపరులోనూ, టి.వి.లోనూ ప్రైవేట్ కంపెనీలు వేలమీద వుద్యోగాలను రద్దు చేసేస్తున్నారు. చివరికి ఐ.బి.యమ్. (అమెరికన్ల ఐశ్వర్యానికి కొలతైన)లో కూడా, మన పీక్‌స్కిల్, పుకీప్సీ ఏరియాలలోనే నాల్గువేలమందికి 'పింక్ స్లిప్'లు ఇచ్చేశారు. చెప్పకోడాన్కి నామోషీ, అడగడాన్కి ఆవేదన అడ్డువస్తున్నాయి కాని, నిజానికి మన మిత్రుల్లోనే - మన కమ్యూనిటీలోనే ఎవరికి వుద్యోగం వుంది- ఎవరికి పోయింది తెలుసుకోలేని రోజులివి. కనీసం జాలిచూపి, సానుభూతితో ఏదైనా సహాయం చేద్దామన్నా, అభిమానంతో అడగలేని రోజులివి. పోనీ ఈ కేపటలిస్ట్ మనీతో ఓ బిజినెస్ ఇండియాలో వెలిగిద్దాం అని కలలుకనడం అనవసరం. ఇవన్నా ఎవర్ని వుద్ధరించడాన్కి? ఇక్కడ వుద్యోగం వూడితే మరో ' అవుట్‌లెట్'గా తాపత్రయం ఇదంతా, అంతే! మనలో మనం 'తెలుగు అమెరికన్ల'గా మన వుద్యోగాల గాధలు బాధలు చెప్పకోడం బాగానేవుంది కాని - ఇండియోలో మన వాళ్ళదాకా మాత్రం రానీయొద్దు! కారణం...ఈ మధ్య మా ఫ్రెండ్ భీమ్ రావ్ హైదరాబాద్ వెళ్తే వాళ్ళ బామ్మ, 'ఏరా భీముడూ, మీ వూళ్ళో నీ కెంత జీతంరా' అని అడిగితే, 'మూడు కోట్లు బామ్మా అని చెప్పాడు! ఆమె కళ్ళు ఇంత చేసుకుని అమ్మో ఇంత డబ్బు ఏంచేస్తావురా అని అడిగిందిట. మన భీముడు ఓ కోటి ఇంటికీ...ఓ కోటి కార్లకీ, ఇన్సూరెన్స్‌కి...మరో కోటి తిండీ తిప్పలూ, డొనేషన్సుకీ - ఇండియా రావడాన్కి, గిఫ్టులూ అవీ అప్పలుచేసి మరీ వస్తాం మేమంతా అనిచెప్పాడుట.

ఇక మన అర్ధాంగుల సంగతి! పోనీ వాళ్ళయినా సుఖ పడుతున్నారా అంటే పెద్ద క్వొశ్చన్ మార్కు? వచ్చిన దగ్గర నుంచి, అంటే ముప్ఫయిఏళ్ళ పైచిలుకు, అదే వంటా, అవే పనులు, ఇంట్లో మాట్లాడేవారు లేక పైకి ఎవ్వరితోనూ చెప్పకో లేక పోనీ ఇదొక రకం సుఖంలే అని సతమతమవుతుంటారు. పోనీ ఇండియాపోతే కొంతయినా మెరుగేమోననిపిస్తుంటుంది అప్పుడప్పుడు. కాని ముందు ఈ ఇండియో ట్రిప్‌ల, గిఫ్టుల అప్పలు, మార్ట్‌గేజ్ తీర్చడానికి - మన జీవితాంతం ఇలానే పనిచెయ్యాల్సి వుంటుందేమోననిపిస్తుంది. మన శ్రీమతులు అవే వంటలు విసుగు విరామం లేకుండా (వర్కింగ్ వైఫ్ అవుతే కొంత తక్కువ లెండి) చెయ్యడం చూస్తుంటే మనమీద మనకే జాలి కలుగుతుంది. హాయిగా ఇండియాలో నౌఖర్లు, చాకర్లు... పెద్దవాళ్ళ మీద (seniors) మన వాళ్ళు చూపే గౌరవం, వాళ్ళ ఆదరణ, భయం-భక్తీ ఇవన్నీ ఇక్కడ శూన్యం! దీనిమీద ఇక వీకెండ్స్‌వస్తున్నాయంటే మరో బెంగ! మునుపు ఎంతో బాగుండేవి చక్కగా ఇప్పుడు మనం వెరీ బిజీ శనివారం నుంచి సోమవారం దాకా! ఈ పార్టీలకు కొదవ లేదు. ఏభయ్యవపడి దాటిన తరువాత వీటిని ఎంజాయ్ చెయ్యడం కన్నా బైరు అయిపోవడమే ఎక్కువ.

మరి మన పిల్లల సంగతి. వాళ్ళిళు టీన్స్‌గా వున్నంత కాలం, హైస్కూలు దాకానే మన పిల్లలు. తరవాత వాళ్ళదారి వాళ్ళది - మనదారి మనది. పోని కాలేజీలు దగ్గరలోవుంటే వీకెండ్స్‌లో నైనావస్తారనే ఆశ. దూరంగా వుంటే అదీ లేదు. వచ్చిలా 'హై' అని అమ్మ చేసిన భోజనం ఆప్యాయంగా తిని, తెచ్చిన లాండ్రీలు వుతుక్కుని, మరోసారి 'హై' అనేసి వెళ్ళిపోతారు. ఆడపిల్లలవుతే దగ్గరుంటారేమో అంటే ఆ ఆశ అమెరికాలో నిరాశే అవుతుంది. నిజానికి మా వూళ్ళో, సెయింట్ లూయీస్‌లో ఆడపిల్లలంతా పై వూళ్ళ చదువులు, మగ యూత్ దగ్గరవూళ్ళలోనూ! ఇక కోడలు పిల్ల వస్తే ఈ మాత్రం కూడావుండదు. ఆవిడగారు, వీళ్ళిద్దరి మూడ్స్‌ని బట్టి మనం నడుచు కోవాలి. ఆ పిల్ల మంచిదవుతే ఫర్వాలేదు లేకపోతే మన పిల్లాడే మనకు దక్కడు. ఏమన్నా అంటే ఈక్వల్ రైట్స్ అని ఏమాత్రం టైంవున్నా ఇల్లరికం అల్లుడులా వాళ్ళింట్లోనే గడుపుతారు. ఇప్పుడు ఏమనడాన్కి భయం. వాళ్ళకు పెట్స్ అంటే పిల్లలు, కుక్కపిల్లలు వుంటే మరో బాధ! ఆ పెట్స్‌ని విడిచివాళ్ళుండరు. మన పిల్లలకోసం ఆ పెట్స్‌సువాసనలన్నీ భరించి, ముందు ఏమన లేక తరువాత ఎలర్జీస్‌తో వారం రోజులు బాధపడాలి. వాళ్ళకు పసి పిల్లలుంటే మాత్రం మనం బాగా పనికొస్తాం. కారణం. బేబీ సిట్టింగ్ బాధలేదు కనుక, వంటా-వార్పులు వాళ్ళావిడ చెయ్యాలనే బాధలేదు కనుక!

ఇదీ మన జీవితవిధానం ఇప్పుడు. నవ్వుతాలుగా వుందా! ఇంకో సంగతి మరిచేను. మన మగవాళ్ళ సంగతి. ఇంట్లో ఇండియన్, బయట అమెరికన్‌లా చెలామణి అవుతున్నాం. అంటే ఇంట్లో తెల్లవాళ్ళని తిట్టడం, బయట వాళ్ళను పొగడ్డం. వాళ్ళ వుప్పు తింటూ, సిటిజెన్‌షిప్‌లు తీసుకుని వాళ్ళను ఎగతాళిచెయ్యడం, అక్షింతలు వెయ్యడం మనకు పరిపాటయిపోయింది. ఇక కాలక్షేపాల గురించి...వాటికేం బోలెడు. ఎన్నో సంఘాలు-కల్చరల్ (వూరికి మూడు, దేశానికి రెండు), పొలిటికల్ (నాల్గు), దేవాలయాలు (రెండు) వెలిశాయి. వాటన్నిటిలో లైఫ్ మెంబర్సు కాకపోతే డొనేషన్సు ఇవ్వకపోతే మనకు పరువునష్టం. పైగా మనసుకూడా పీకుతూవుంటుంది. ఇంత గొప్పఅమెరికా వచ్చి ఈ మాత్రం సహాయం చెయ్యలేవా అని. కాని ఎన్నింటికని ఇలా డొనేషన్లు- మా లాంటివారు అప్పచేసి మరీ ఇస్తే-రేపు ఉద్యోగం వూడి, ఫోర్స్‌డ్ లేదా 65 వచ్చి రిటైర్ అవుతే ఆదుకునేదెవరూ? అందుకని ఎ.ఐ.ఐ.ఓ (ముసలాళ్ళ ఫండ్) ఒకటి స్థాపించి చందాలు వసూలుచేస్తే బాగుంటుంది. ప్రతి వీకెండ్ మనం వీక్‌డేకన్నా బిజీ! ఎన్నో ఫంక్షన్స్. నిజానికి మనల్ని మనకే

(33 లో ముగింపు)

వదిలేస్తే, రిలాక్సేషన్ కోసం, మగవాళ్ళు పేకాట్లు, ఆడవాళ్ళు పిచ్చాపాటీ, నగలూ చీరలూ షాపింగ్ లేదా తెలుగుసినిమాలు చాలంటారు. ఈ చాలా ఫంక్షన్స్ మనకోసం కాదు. ఫ్రెండ్స్ బాధ పడలేక, కోపం వస్తుందని వెళ్తాం. కొందరు మీరు రాలేదు. నేను గుర్తు పెట్టుకున్నాను. ఈసారి నా పవర్ చూపిస్తానని బెదిరిస్తారు కూడా! పాత రోజుల్లో పార్టీ అని పిలిస్తే అందరూ సంతోషంగావచ్చి ఆప్యాయంగా పలకరించి వెళ్ళేవారు. ఇప్పుడు అయిష్టంగానే వెళ్ళినా, నల్గురు తెలుగువాళ్ళను చూసి, ఫంక్షన్‌ని‌— ఫుడ్‌ని ఎంజాయ్ చేస్తాం.

కనుక 21వ సెంచరీలోకి అడుగుపెడ్తున్న మనం, ముసలాళ్ళం ఏం చెయ్యాలి ఇప్పుడు? కర్తవ్యం ఏమిటి? రిటైర్ అయిపోయి ఇండియా పోదామా అనుకుంటే 'రెంటికీ చెడ్డ రేవడిలా' అక్కడ మాత్రం మనని వుద్ధరించేనాథుడెవరు? ఇప్పుడు బాగానేవున్నా ముందుంది ముసళ్ళ పండుగ. కాళ్ళుచేతులూ కదలక గుండెదడదడలు వచ్చినప్పుడు. అక్కడ ఆదుకుం— దుకు ఎక్కువమందే వున్నా, ఆ వాతావరణంలో మన శరీరం తట్టుకోగలదో లేదో అనే మీమాంస తప్పదు. పోనీ ఇక్కడా ఓ రిటైర్‌మెంట్ హోమ్, సంఘాలు మొదలు పెడ్తే చెప్పడాన్కి బాగానేవుంటుంది. కానీ మన పిల్లలకు కూడా దగ్గరుండాలంటే 'అవ్వా బువ్వా కుదరాలంటే' ఎలా వస్తుంది. పోనీ దేముడంటే, మనకు భయం, భక్తీ కనుక 'హరే రామ, హలో లక్షణా' అని ఏదో దేవాలయంలో గడుపుదామంటే దానిలోనూ పాలిటిక్స్ వగైరాలును. అందుకే మన పెద్దలు ఏ కొండల్లోను, పుట్టల్లోను వృద్ధాప్యం గడిపేవారు.

ఇప్పుడు, ఇక ముందు మనం ఏం చెయ్యాలి అన్న సమస్య దాని దారి అదే చూసుకుంటుంది, చూపిస్తుంది. బెంగపడవల్సిన అవసరం లేదు. ఇండియా వెళ్ళినవారు వెళ్తున్నారు. సుఖంగా వున్నవాళ్ళు వుంటున్నారు. లేనివాళ్ళు తిరిగివస్తున్నారు. మనకంటే ముందు గయానా, ఫీజీ, మలే— షియాలో సెటిల్ అయిన ఇండియన్స్ వాతావరణం చూస్తుంటే, మన పిల్లతో పాటు మనమూ అమెరికాలో మరో కొత్త 'తెలుగు అమెరికన్' కల్చరు తయారు చేస్తున్నాం. అందులో కుల, మత తత్వాలు— బేధాలు, డాక్టరు— సైంటిస్ట్—ఇకనామిస్ట్—సోషియాలజిస్ట్ విబాధాలు... ఆడవాళ్ళను ఎబ్యూజ్ చెయ్యడం—కొట్టడం, తిట్టడం ఇలాంటివివుండవు. వీటన్నింటికి మనం గర్వకారకులవుతాం కూడా! 21వ సెంచరీ హిస్టరీ చదవవల్సివుంటుంది ముందు. ఈ నమ్మకం నాకుంది......నమస్తే!

( ఈ వ్యాసంలోని అంశాలు, అభిప్రాయాలు అన్ని రచయిత స్వంతంవి.... సంపాదకులు)


## వృద్ధులకు ఆహ్వానం

బాధ్యతలు తీరి, విశ్రాంతి తీసుకోదలచిన వృద్ధులకు, వృద్ధదంప— తులకు అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని వసతులు, హంగులతో, సకల వైద్యసదుపాయాలతో ఏర్పాటుచేసిన పునర్నవం లో ప్రవే— శానికి ఆహ్వానిస్తున్నాం.

| వసతులు | డిపాజిట్టు | నెలసరి |
|---|---|---|
| Dormitory | డా. 500 | డా. 50 |
| Semi-Private | డా. 750 | డా. 75 |
| Single Room | డా.1000 | డా.100 |

వివరములకు:

పునర్నవం, పిన్నమనేని పాలీ క్లినిక్, సిద్ధార్థనగర్, విజయవాడ 520010, AP, India, Phone: 474150, 470100.



# Livingston Pediatrics

(Limited to infants children & adolescents)

## RAMALAKSHMI YERRAMILLI M.D.

By Appointment

345 Livingston Ave.
New Brunswick
NJ 08901
(908) 246-7171

85 Brunswick Wood Dr.
East Brunswick
NJ 08816
(908) 238-6644

**Weekend and Evening Hours Available**



# KAMALA

*Food & Spices of Asia*

251 FRENCH STREET (ROUTE 27)
NEW BRUNSWICK, NJ 08901

**(908) 246 - 8262**
**Y.S. MURTHY**

* Full line of Indo-Pak & West Indies Groceries
* Jewelry, Semi-Precious Stones, Crystals
* Full range of video movies in Telugu, Hindi, Tamil, Malayalam, Kannada and Bengali
* Fresh Vegetables on Tuesdays & Fridays

**Please bring this AD and get 10% of your bill donated to a temple of your choice.**

**Open Seven Days A Week**
**Rain or Shine**
**9:00 AM to 8.30 PM**
**Free Parking on Big Daddy Parking Lot**
UPS Shipped on Mail Orders




• **22 kt. GOLD SETS**
EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
- CHAINS, COINS etc.
- PEARLS • CORAL
- JADE • GARNET
- CRYSTALS etc.

• **FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154



## Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

(908) 396-4860
(908) 530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

Youth Forum LSR

**ANSWERS TO TELUGU JYOTHI'S TWENTY QUESTIONS OF THE MONTH**

1. The planets Saturn, Jupiter and Neptune have planetary rings. Neptune has nine very neat rings, Saturn's rings are almost uncountable and Jupiter's rings barely show up as a haze.
2. Rings are mainly composed of icy particles, dust and meteoric debris.
3. One reason is that the moon is large enough to have passed through the stages of planetary evolution.
4. The moon, in its full or new moon phase, passes through the shadow of the Earth twice yearly. During a total lunar eclipse, the moon appears coppery in color as sunlight, refracted by the earth's atmosphere, illuminated the lunar face.
5. Since the Earth is on an elliptical orbit and the sun is not exactly in the center of the orbit, the earth's speed around the sun varies according to how close it is to the sun. When it gets closer, as in the winter months, it literally runs past the sun. The converse is true in the summer. It feels colder in the winter because the earth's tilt at that time is away from the sun.
6. For all you *Lakshmi*'s out there, you can proudly say that a mid-level plane in the Ishtar Terra Region of Venus, was named after you.
7. No, it's not Polaris. The brightest star visible by the naked eye from earth is Sirius, approximately 50 trillion miles or eight light years away. Polaris, is the star closest to the north celestial axis.
8. A sunspot is a cool, dark area of the solar surface. The center of the spot is darker than the outer border. The average spot is twice the diameter of earth and lasts for about two weeks.
9. Any planet visible in the morning or evening sky may be called by that name. Venus, traditionally holds that title since it is the brightest and because its orbit lends itself to both names.
10. The magnitude scale is an astronomer's scale of brightness. This scale is used in two ways. One way of measuring is to note a star's brightness as seen from earth. The other way is to measure brightness of a star assuming it was only a standard distance of 10 parsecs away. This standard measurement would make sun look like the size of a pin prick.
11. Light from the sun takes over four hours to reach Neptune. Sunlight reaches earth in eight minutes.
12. The nearest star to our sun is Proxima Centauri at 4.2 light-years away. One light-year is how far light travel in one year at the speed of 186,000 miles per second. (1 ly = 6 trillion miles)
13. Since the moon does not revolve on its axis, it shows only one side to us at any given time. That does not mean that light from the sun never reaches that side. When the moon is in its new moon phase, it is in full moon phase relative to the sun (the light is wholly behind the moon).
14. Our model of the sky is called the celestial sphere, an imaginary hollow sphere with a large radius that surrounds the earth and to which the stars seem affixed. Its middle, the celestial equator, is parallel to our own equator.
15. Most of the time, the tilt is about 27.5 degrees.
16. Most stars, like our sun, become white dwarfs after having used up all their fuels.
17. Uranus' axis of rotation is almost 98 degrees with its south pole almost pointed as the sun. The reason for this unique positioning is not known but is speculated to have been caused by a massive collision late in its formation.
18. From January 1979 to March 1999, Pluto will be closer to the sun than Neptune. Its orbit is the most elliptical of all the planets and is inclined 17 degrees to the plane of the Solar System.
19. The "diamond ring" effect occurs during some solar eclipses. Just as the eclipse begins or ends, a small part of the sun's photosphere peeks out from a valley on the edge of the moon, giving the appearance of a diamond set in a ring.
20. The earth bulges in the middle with the combined gravitational pulls of the sun and the moon when the moon is in either the full or new moon phase. At this time, the side of the earth facing the moon is about 4000 miles closer to the moon than the center of the earth. The facing side experiences high tide and the side away from the moon experiences low tide. At other times, the sun and the moon serve to cancel each other out by pulling at right angles on the earth .

తెలుగు కళాసమితి న్యూజెర్సీ—
రాజ్యలక్ష్మి ఫౌండేషన్ గారి కథల పోటీలో
బహుమతి పొందిన కథ

# తప్పిపోయిన గది

వసుమాటి పద్మాకర

## ఆకాశం ఇంకాసేపట్లో చీకటిచీరచుట్టుకోబోతోంది.

మెయిన్ రోడ్డు మీద డాక్టర్ సంజీవ రావుగారి కారు జోరుగా పరుగెడుతోంది. అందులో ఆయన భార్యా, నాలుగేళ్ల కూతురూ, ఎనిమిదేళ్ళ కొడుకు కూడా వున్నారు.

నేరుగా ఇంటి వేపు వెళుతున్న కారు కొంచెం స్లో అయి ఎడమ వేపుకుతిరగడంతో భార్య అడిగింది.

"ఇటెక్కడికి?"

"చిన్న సర్‌ప్రయిజ్ చేద్దామనుకుంటున్నాను."

మరి కాస్సేపట్లో కారు ఓ ఇంటి ముందాగింది. కారు దిగి నేమ్ ప్లేటు చూసిన భార్య అడిగింది.

"ఇదేనా మన ఇంజనీరు గారిల్లు!"

"అవును" అంటూ బెల్ నొక్కాడు డాక్టరు.

కుటుంబ సమేతంగా టి.వి. చూస్తున్న సుధాకర్ డాక్టరు గారి కుటుంబాన్ని చూసి, ఆశ్చర్యంగా అన్నారు.

"వాట్ ఎ సర్‌ప్రైజ్!"

పలకరింపులు అయ్యాక, "ఏం లేదు! మన ఇంటి ప్లాన్‌లో ఒక చిన్న మార్పు"

"ఇప్పుడా"

"ఎస్! నా గది పక్కనే ఇంకో గది రావాలి!"

"ఓ.కే.! ప్లాన్ పేపర్స్ తీసుకుని ఉదయం ఇంటికొస్తాను. తీరికగా మాట్లాడుకుందాం. ప్రస్తుతం నా ఆతిథ్యం స్వీకరించండి" నవ్వుతూ ఇంగ్లీషులో అన్న మాటలు విని సుధాకర్ కోరికకు అంగీకరించాడు డాక్టర్.

అరగంట తర్వాత వెళ్ళిపోతున్న డాక్టరుగారి కారు చూస్తూ "డాక్టరు గారికి సెంటిమెంట్స్ కూడా లేవు—ఏం జరిగిందబ్బా" అనుకున్నాడు సుధాకర్.

జరిగిందేమంటే...

* * *

డాక్టర్ సంజీవరావుకి మంచి చిల్డ్రన్ స్పెషలిస్టుగా పేరొచ్చాక హాస్పిటల్ చాలడం లేదు. పై అంతస్తులోనే కుటుంబం. స్వంత ఇల్లు వేరేగా కట్టుకుంటే పై అంతస్తు కూడా హాస్పిటల్‌కే వాడుకోవచ్చని ఈ మధ్యనే ప్లాట్ కొన్నాడు.

నెల నుంచి ప్లాటుకు ఫెన్సింగ్, పునాదులు, ఇటుక, కంకర తోలకం, వాచ్‌మెన్ షెడ్, మీటర్ ఫిట్టింగ్ కార్యక్రమాలన్నీ జరుగుతున్నాయి.

పిల్లల పోరుతో స్థలం చూపించేందుకు ఈ ఆదివారం బయలుదేరారు డాక్టరు.

అక్కడ...

"నానా" పిలిచింది డాక్టరుగారి కూతురు రాజ్యం.

"ఏంటి బేబీ"

"ఆ ఇల్లెవరిది నానా?"

"అదీ... కొత్త అంకుల్ వాళ్ళది బేబీ"

"నానా! మనిల్లు కూడా అంత పెద్దది కట్టుకుంటామా నానా?"

"ఓ. ఇంకా కొంచెం పెద్దదే కట్టుకుంటాం బేబీ"

"బేబీ! ఆ గుంటలో జారిపడతావ్! ముందుకు జరుగు. ఇలా రా!" తల్లి హెచ్చరికతో తండ్రి దగ్గరగా వచ్చి ఆనింది రాజ్యం.

"నానా! ఈ గుంట లెందుకు తవ్వుతున్నారు నానా?"

"గోడలు గుంటల లోపల నుంచి కడతారు బేబీ! లేకుంటే ఎవరైనా తోసేస్తే ఇల్లు పడిపోదూ" నవ్వారు డాక్టరుగారు.

"ఇంత పెద్ద ఇల్లు ఎక్కడైనా పడిపోతుందా! మనిల్లు అస్సలు పడిపోదు తెలుసా!"

"బేబీ! ఇలారా! జాగ్రత్తగా రావాలి" దూరంగా పిలిచింది డాక్టరు గారి భార్య.

నెమ్మదిగా అమ్మ, అన్నయ్యల దగ్గరకెళ్ళింది రాజ్యం.

కాస్సేపట్లో మళ్ళీ వచ్చేసింది రాజ్యం. తండ్రిని ఏదో అడగాలనుకుంది. నాన్న మేస్త్రితో ఏదో మాట్లాడ్డం చూసి ఆగిపోయింది.

ఆ వెనకగా చిరిగిన చొక్కా, నిక్కరుతో నిలబడిన వాచ్‌మెన్‌ని చూసి భిక్షగాడనుకుంది.

వాచ్‌మెన్ తనని చూసి నవ్వితే—"ఫో" అంది. కానీ మాటలు బయటకు రాలేదు.

కాస్సేపటికి మేస్త్రి వెళ్ళిపోయాడు. వెనకనే వాచ్‌మెన్ కూడా...

"నానా! అడుక్కుంటారే – వాళ్ళిక్కడకూ వస్తారా? ఆయనెవరు?" రాజ్యం వాచ్‌మెన్‌ని చూపుతూ ఆ ప్రశ్న వేసింది.

"కాదమ్మా! ఆయన మన కొత్తింటికి వాచ్‌మెన్. వీటన్నిటినీ జాగ్రత్తగా కాపలా కాస్తుంటాడు"

"పాపం" అనింది రాజ్యం. రాజ్యానికి తనను తను క్షమించుకునే పదం దొరకలేదు.

రాజ్యాన్ని ఎత్తుకున్నాడు డాక్టరు గారు. అన్నయ్య కన్పించాడు. అప్పుడు గుర్తొచ్చింది రాజ్యానికి అన్నయ్య మాట.

"నానా"

"ఊ!... కమాన్" కూతురు కళ్ళలోకి చూశాడు ప్రేమగా డాక్టరు గారు.

"మన కొత్తింట్లో అన్నయ్య కొక్కడికే ఒక గది వుందా?"

"నీకూ, అన్నయ్యకూ కలిపి ఒక పెద్ద గది కడుతున్నారు. అదిగో! అదే మీ ఇద్దరిదీ" చూపించాడు.

"మరి నీ గది ఏది నానా?"

"అదిగో! దాని ఇవతలే నా గది"

"బాత్రూం ఏది నానా?"

"అదిగో? ఆ చివరిదే బాత్రూం! అలాగే ఇదే మెయిన్ హాలు. అది వంటగది. అదిగో! ఆ పక్కనే మనందరం అన్నం తింటాం!"

"నానా! ఆ గది నిజంగా అన్నయ్యకీ, నాకేనా! ఎప్పటికీ!"

"ఎప్పటికీ మీకే బేబీ!"

> కూతురునెత్తుకుని, గట్టిగా గుండెలకద్దుకుని ఆనందంగా కన్నీళ్ళు తిరిగేట్టుగా నాలుగైదు చోట్ల ముద్దు పెట్టుకున్నాడు సంజీవరావు. భార్యవైపు రెండడుగులేసి ఆమెను కొత్తగా అప్పుడు గుర్తిస్తున్నట్లుగా ఆరాధనగా చూస్తూ మెత్తగా సగౌరవంగా చేయి పట్టుకుని నొక్కుతూ కారు దగ్గరికి తీసుకెళ్ళాడు డాక్టర్ సంజీవరావు.

“అమ్మంతయితే... కూడా మీకే బేబీ!” క్షణం బాధేసింది డాక్టరు గారికి. రాజ్యానికి పెళ్ళయితే ఎక్కడుంటుందో? ఎలా వుంటుందో? రాజ్యాన్ని ఉన్నట్లుండి గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు డాక్టరు గారు.

ముద్దు నుంచి విడిపించుకుంది రాజ్యం.

“అది నా కొద్దు పో నానా! నీకు లైబ్రరీ వుంది. నీ గదిలో టేప్ రికార్డరుంది. టేబిలుంది, వాలు కుర్చీ వుంది. ఇవన్నీ అమ్మ గదిలో కూడా కావాలి నానా” కింద ఇసుకలో కూర్చుని ఏడవసాగింది రాజ్యం.

సముదాయించడం కోసం చెప్పాడు డాక్టరుగారు జోకీగా అభినయిస్తూ.



“నానా! ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు...”

“మరి నాకుంది, అన్నయ్యకుంది, నీకుంది...” అమ్మ వేపు చూపి అడిగింది. “గదులన్నీ ఐపోయాయి. మరి అమ్మకేది?

అమ్మ గది ఎక్కడుంది నానా? అమ్మ గది మర్చిపోయాం నానా!”

రాజ్యంకేసి చూశాడు డాక్టరు గారు. ఏడ్చేసేలా వుంది.

వెంటనే అన్నాడు. “ఇదిగో బేబీ! ఈ గది అమ్మదేగా! నువు మర్చిపోయావు” ఆ సమాధానం డాక్టరు గారికే నచ్చలేదు.

“ఛీ! అది వంట గది నానా” తిరిగి అంది.

“అమ్మకు కూడా షెల్ఫ్ వుంది బేబీ. అందులో జీడిపప్పు, పెసలు, ఆవాలు, టమోటాలు ఇలా అన్నీ వుంచుకోవచ్చు. అదే మీ అమ్మ లైబ్రరీ! కుకర్ విజిల్స్ అమ్మకు సంగీతం బేబీ”

“మరైతే టేప్ సంగీతం వింటూ నువు నిద్రపోతావు. అమ్మ అలా నిద్ర పోదేం?” ఏడుపు ఆపి ప్రశ్నించింది రాజ్యం.

కూతుర్నెత్తుకుని, గట్టిగా గుండెల కద్దుకుని, ఆనందంగా కన్నీళ్ళు తిరిగేట్టుగా నాలుగైదు చోట్ల ముద్దు పెట్టుకున్నాడు సంజీవరావుగారు.

ఇంతలో భార్య, కొడుకూ వచ్చారు ఏదో మాట్లాడుకుంటూ.

భార్య వైపు రెండడుగులు వేసి, ఆమెను కొత్తగా అప్పుడు గుర్తిస్తున్నట్టుగా ఆరాధనగా చూస్తూ... మెత్తగా సగౌరవంగా చేయి పట్టుకుని నొక్కుతూ కారు దగ్గరికి తీసుకెళ్ళాడు డాక్టరు సంజీవరావు. ‘తప్పిపోయిన గది’ నిర్మాణం అప్పుడు ప్రారంభమయింది ఆయన మనసులో.

◆

భావవీచిక *14*

## ఎందుకో?..నామాట వినదం..

'ధర్మేచ, అర్థేచ, కామేచ, మోక్షేచ
నాతిచరామి'

అగ్నిసాక్షి మంత్రాలు అగ్గిపాలయినవేళ—
కళ్ళగిన్నెల్లో కన్నీళ్ళు ఒడ్చేసి
కదలి తల్లడిల్లే గుండెను రాతిగ మార్చేసి
అతని ఊపిరే తన ఊపిరయినవేళ,
ఆ ఊపిరిని నిలివేసి
తలపుల వాకిటి తలుపులు బిగించేసి
తీయని బ్రతుకుగురుతులు చెరిపేసి
తాళం వేసేసి, తాళంచెవిని తిరిగి
దొరకనంతదూరం అనంత ఆకాశంలోకి
విసిరేసాను...కానీ...కానీ...
మూడుముళ్ళ బంధంతో దేహం కదలనే
కదలదు.
మరలిరాదిక వసంతమని—రాతిదేవునిలో
కదలికరాదని తెలిసి
తెరవబడని ఆ వాకిటముందే మిగిలివుంది
అణుమాత్రం కదలిరానంటుంది ఈ మనస్సు
ప్రాణంలేని దేహం అక్కడ మిగిలేవుంది
దేహంలేని ప్రాణం ఆ తలుపుల దగ్గరే
మిగిలివుంది ఎందుకో....

—ధనికొండ వెంకటేశ్వరి
*Hyderabad, AP*

## బాబా క్షమించరా

శివరంజని ఆదితాళము

బాబా క్షమించరా...
బాబా క్షమించరా...

నా అవిధేయత, నా బలహీనత
మెహెరూ క్షమించరా...
మరొక్క మారు...మరొక్క మారు...
మెహెరూ...క్షమించరా... ।బాబా।

సత్యము నీవే! తెలిసెను స్వామీ
జగమే మాయ! తెలిసెను స్వామీ
సత్యము నీవే జగమే మాయ
తెలిసెను స్వామీ...తెలిసిననేమీ
మాయలో పడిపోతిరా... ।బాబా।

తనయుని దోషము తప్పటడుగులని
దయయుంచి సైరించరా... ।బాబా।

అపరాధి నపరాధి నపరాధిని, ప్రభు!
ఆధారమే నీవయా...
దరిజేర బిలచి, చేయూతనిచ్చి,
సందిట నను జేర్చరా... ।బాబా।

— మంత్రవాది శ్రీరామమూర్తి
*Edison,NJ*

# Sari Emporium & Sona Jewellers

A Unique Sari, Fabric, Gold & Gold Ornament Store

16 Marconi Avenue
1341 Corner of Oak Tree Road
Iselin, NJ 08830
(908) 283-4768

Exit 131 off Garden State Parkway - Left at light - First left - Right at the light - Two blocks and make a left and find the store in the shopping center.



## JYOTHI SILKS & JEWELS

**19 RUTGERS LANE**
**PARSIPPANY, NJ 07054**
**201-882-2829 FAX 201-575-4482**

*IMPORTERS AND DIRECT MARKETEERS OF PURE KANCHIPURAM SILK SAREES, FINE CREPE SILK SAREES & JADES & RICE PEARLS 22K GOLD JEWELRY.*

**EVERY SAREE IS ONE OF ITS KIND.**

**ALSO**

WE TAKE ORDERS FOR CUSTOM MADE
**22K GOLD JEWELRY**
PURE SILVER ARTICLES, SILVER IDOLS & COINS AS PER THE MODELS AVAILABLE WITH US OR AS PER YOUR MODELS.

**SPECIAL PRICES FOR**
RELIGIOUS ORGANIZATIONS AND MARRIAGE PURCHASE.


**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ________________ Last ________________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ________________ Last ________________ First

________________ Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ________________

________________

ADDRESS: ________________ No. ________________ Street

________________ City ________________ State/Zip Code

PHONE: ________________ Home ________________ Office

OCCUPATION: ________________ Member's ________________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:________________ DATE:__________

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR
CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS

Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:
Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

---

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:________________
Address:________________

City/State/Zip Code________________

Plan Your Future With

# IDS Financial Services

## For all your financial needs

Personal Financial Plans
Mutual Funds, Securities Services
College Savings Plans
Life Insurance
Disability Insurance
Tax Planning & Estate Planning
KEOGHs and Profit Sharing Programs
401 K programs, IRAs, Pension Programs
Individual and Group Health Care

For a complimentary discussion of
YOUR NEEDS

Contact

**Sekhar Vemparala**

(800) 437-8526, (201) 797-2700

IDS
An American Express company
AMERICAN EXPRESS ®

River Drive Center II
Elmwood Park, NJ 07407

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents